# ఇంటర్, టెన్త్ పరీక్షలు....
# పకడ్బందీగా నిర్వహించాలి

౧ పేజీలో

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



*కలెక్టరేట్(మట్టెవాడ),ప్రభాతవార్త :*
ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేలా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఇంటర్మీడియట్, పదవ తరగతి




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 13, ఫిబ్రవరి 2024 16 పేజీలు




వివరాలు 2 లో..

# అవినీతిపై 'సీఎం రేవంత్' ఫోకస్

- 'ఆరు' అమలుపై కసరత్తు..
- పారదర్శకమైన ప్రజాపాలన ధ్యేయంగా అడుగులు...
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- నేడు ఓరుగల్లు మీదుగా కాళేశ్వరానికి సీఎం టీమ్
- గూడెప్పాడు, పరకాలలో స్వాగతం పలకడానికి క్యాడర్ సిద్ధం
- భారీ ఏర్పాట్లు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*
తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలపై అవినీతి అవకతవకలపై ఫోకస్ పెట్టారు. రాష్ట్ర ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు శ్రీమతి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్‌టీమ్ కసరత్తు పూర్తి చేయడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పారదర్శకమైన ప్రజాపాలనే ధ్యేయంగా సీఎం రేవంత్ అడుగులు వేస్తూ గత బిఆర్ఎస్ పది సంవత్సరాలు ప్రభుత్వం చేసిన అవినీతి అవకతవకలను గత మాజీ సీఎం కేసిఆర్ టీమ్ చేసిన అప్పులపై అవినీతిపై సీఎం రేవంత్ దూకుడు పెంచారు. అధికారాన్ని చేపట్టిన ప్రారంభంలోనే తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు జరిగిన విద్యుత్ కొనుగోళ్లపై ఫోకస్ పెట్టడమే కాకుండా అన్ని శాఖలలో జరిగిన అవినీతిని గుట్టురట్టు చేయడానికి ఉన్నతాధికారులతో రివ్యూలు నిర్వహిస్తూ నివేదికలు తెప్పించుకోవడమే కాకుండా గత ప్రభుత్వంపై శ్వేత పత్రం విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని రాజకీయ విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎదిగిన కొద్ది ఒదుగుతూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ గత ప్రభుత్వ తప్పిదాలను ప్రజలకు వివరించదానికి

# తల్లుల ఆగమనం సమయం ఆసన్నం



- రేపే మండెమెలిగే (గద్దెల శుద్ధి) పండుగ నిర్వహణ
- సన్నద్ధం అవుతున్న సమ్మక్క సారలమ్మ పూజారులు
- దీనిలో రెండవ ఘట్టమైన గ్రామ దేవతలకు మొక్కులు చీర, సారె
- గ్రామపెద్దలు పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో నిర్వహణ మేడారం,
- 21న మహాజాతర మహాగట్టం మొదలు కానుంది

*మేడారం, ప్రభాతవార్త :*
మహాజాతర నిర్వహణ ఇంకా 10 రోజులే మిగిలి ఉంది. సమ్మక్క సారలమ్మ ఆగమనానికి దగ్గర పడుతుంది. సమయం ఆసన్నమైంది. మేడారం కన్నెపెల్లిలో పూజారులు అంతా సన్నద్ధం అవుతున్నారు. మహా

2 లో..











# ఈవీఎం ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రక్రియ తనిఖీ

16 పేజీలో

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*
ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల ఫస్ట్‌లెవల్ చెకింగ్ కొనసాగుతున్న ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ ఈవీఎం కన్సల్టెంట్ ఎ.ప్రసాద్ తనిఖీ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎంల గోడౌన్‌లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఫస్ట్‌లెవల్ చెకింగ్ కొనసాగుతున్న ప్రక్రియను సీఈవో ఆఫీస్ ఈవీఎం కన్సల్టెంట్ ఎ.ప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, సుమారు 3785, ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్ 1366, కంట్రోల్‌యూనిట్స్ 1122, వివిప్యాట్స్1297 ఇప్పటివరకు 3127ఎఫ్ఎల్‌సీ పూర్తిచేయడం జరిగిందని, 14వ తేదీలోగా మిగిలిన ఈవీఎంల తనిఖీ పూర్తిచేయడం జరుగుతుందన్నారు.

# వేటగాళ్ల ఉచ్చుకు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృత్యువాత

*కాటారం, ప్రభాతవార్త*
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఏరియాలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో ఆదివారం గ్రేహౌండ్స్ పార్టీ కాటారంకు వచ్చి కాటారం శివారున దిగి 600మీటర్ల దూరంలోని....

8లో...



# తల్లుల ఆగమనం, సమయం ఆసన్నం

**మొదటి పేజీ తరువాయి**



వాహనాలలో సైతం దర్శించు కుంటున్నారు. ప్రభుత్వం వైపున అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల ఏర్పాటు అన్ని విధాలుగా పూర్తి అయ్యిందని శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి తెలిపారు. మేడారాన్ని సందర్శించి మూడు రోజుల పాటు ఇక్కడనే తిష్ట వేశారు. అన్ని శాఖల అధికారులను, ఇటు పూజార్లను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి విషయాలను తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సన్నద్ధమయ్యాయని ఆమె దృష్టికి తెచ్చారు.

**-రేపే మండెమెలిగే గద్దెల శుద్ధి పండుగ నిర్వహణ**

దేవతల పండుగల్లో భాగంగా రెండవ ఘట్టమైన మండెమెలిగే (గద్దెల శుద్ధి) చేసే పండుగను బుధవారం రోజున నిర్వహిస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను శుద్ధి చేశారు. ఉదయాన్నే భక్తులు ఎవ్వరూ పూజకు రాకముందే



పూజారులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను ధరిస్తారు. గద్దెకు చేరుకుని ఎవ్వరూ రాకుండా గేట్లు మూస్తారు. మహిళలు పసుపు, కుంకు మలతో గద్దెలను అలంకరిస్తారు. పూజారులు, గ్రామపెద్దలు డోలు వాయిద్యాలతో సమ్మక్క ప్రధాన పూజారి లక్ష్మణరావు ఇంటి నుండి మామిడి తోరణంతో గుడికి చేరు



కుంటారు. అక్కడి నుండి సమ్మక్క గద్దెలకు చేరుకుని ఏటను మొక్కి మొకుకలు సమర్పించు కుంటారు. దీంతో ఘట్టం ముగ స్తుంది. ఊరేగింపుగా వెళ్ళి గ్రామంలోని గ్రామదేవతలను మొక్కి చీర సారె సమర్పించు కుంటారు.

**-21న మహాజాతర ప్రధాన ఘట్టం ప్రారంభం**

మహాజాతర ప్రధాన ఘట్టం ఈ నెల 21న ప్రారంభమై 22,23,24 తేదీలలో జరుగుతుంది. బుధవారం సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజు స్వగ్రామాల నుండి సాయంత్రం మేడారం లోని గద్దెలకు వస్తారు. గురువారం సాయంత్రం 5 గంటలకు చిలకలగుట్ట నుండి డోలు వాయిద్యాలతో ప్రభుత్వ లాంఛనాల ప్రకారం తుపాకీ శబ్ధాలతో అట్టహాసంగా ఊరిలోని సమ్మక్క గుడికి చేరుకుంటారు. సిద్దబోయిన వంశస్తులు (సమ్మక్క పూజార్ల ఇంటి వాళ్ళు), ఆడబిడ్డలు, ముత్తైదువులు, గుడిలోని సమ్మక్క దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించు కుంటారు .రాత్రి 8 గంటలకు ఎదుర్కోలు జరుగుతుంది. సారలమ్మ,



పగిడిద్దరాజు, గోవిందరాజు సమ్మక్క పూజార్లకు ఎదుర్కొని బట్టలు సమర్పించుకుంటారు. అక్కడి నుండి గద్దెలకు చేరుకుంటారు. మరుసటి రోజు మేడారంను సందర్శించిన కోట్లాదిమంది భక్తులు తల్లులకు మొక్కులు సమర్పించుకుంటారు.

# అవినీతిపై సీఎం రేవంత్ ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

మంత్రులు, ఎమ్మెల్యేలతో ఉన్నతాధికారులతో పలు శాఖలపై రివ్యూలు నిర్వహిస్తూ అవినీతి రహిత రాష్ట్రంగా పరిపాలన అందించే దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో నాడు మాజీ సీఎం కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్ల పేరుతో, నాసీ రకం పనులతో ఆంధ్రకాంట్రాక్టర్లు పనులు చేయడం వలన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు కృంగిపోయిన విషయం విధీతమే. గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరాన్ని సందర్శిస్తామని ప్రకటించిన నేపథ్యంతోనే నేడు హైదరాబాద్ నుండి నేరుగా రోడ్డు ప్రయాణంగా ఓరుగల్లు మీదుగా గూడెప్పాడు, పరకాల, భూపాలపల్లి మీదుగా కాళేశ్వరం సందర్శించడానికి వస్తుండటంతో ఓరుగల్లు ప్రజలు కాంగ్రెస్ కర్యకర్తలు సీఎం టీమ్‌కు స్వాగతం పలకడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలు కాంగ్రెస్ సైనికులు, యువకులు, గుడెప్పాడు వద్ద స్వాగతం పలికి బైక్ ర్యాలీతో పరకాల వరకు సీఎం టీమ్‌కు స్వాగతం పలకడానికి కాంగ్రెస్ క్యాడర్ సిద్దమవుతున్నారు. భారీ ఏర్పాట్ల దిశగా ఓరుగల్లు జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు నేతలు, ఫ్లెక్సీలతో స్వాగతం పలకడానికి కదం తొక్కుతున్నారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడమే కాకుండా నిపుణుల కమిటి ఇచ్చిన నివేదిక ఆధారంగా నాసీ రకం పనులపైన కమీషన్లకు కక్కుత్తిపడిన కాంట్రాక్టర్లను అధికారులను, లీడర్లను ముఖ్యంగా నాడు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో పాటు, మాజీ సీఎం కేసిఆర్ కుటుంబంపై ఇరిగేషన్‌పై మరో శ్వేత పత్రాన్ని విడుదల చేసి 14, 15వ తేదిలలో ఇరిగేషన్‌పై చర్చకు సీఎం రేవంత్ సిద్ధమవుతున్నారు. కాగా దశల వారిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను శ్వేతపత్రాల ద్వారా తెలంగాణ ప్రజలకు వివరించడానికి సీఎం రేవంత్ వేస్తున్న రాజకీయ ఎత్తుగడలను రాజకీయ విశ్లేషకులు స్వాగతిస్తున్నారు. కాగా త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో గత ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టడానికి మంత్రులను, ఎమ్మెల్యేలను, స్థానిక నాయకులను సిద్ధం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తప్పిదాలకు పాల్పడ్డ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ఎవరి మెడకు చుట్టుకుంటుందో వేచి చూడాల్సిందే.

## పద్మశాలి ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

పద్మశాలీయుల ఆరాధ్య దైవం మార్కండేయ జయంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొంది, విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలను అందుకున పలు శాఖలు, సంస్థలలో పని చేస్తున్న పద్మశాలి ఉద్యోగులను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్యఆ ధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఆడేపు శారద నిలయంలో సింగరేణి ఉత్తమ ఉద్యోగి ఈగ చంద్రయ్య మల్లేశ్వరీ దంపతులను, ఎఎస్ఐ ఆడేపు శారద సతీష్ దంపతులను, రామగుండం ఎన్టీపీసీ సబ్ ఇంజనీర్ కొలిపాక నగేష్‌ను, సబ్ ఆఫీసర్ బండి శ్రీనివాస్‌ను, ఆర్టీసీ బస్సు డ్రైవర్ బండి శ్రీనివాస్‌ను, ఎన్టీపీసీలో పదవీ విరమణ పొందిన ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్‌ను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫొటో జ్ఞాపికతోపటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షులు సారయ్య మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ పద్మశలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ఆడేపు శారద, సహాయ కార్యదర్శి కన్నం తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడిమల్ల సత్యనారాయణ, తాటిపాముల దత్తాద్రి, బొద్దుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బండి శ్రీనివాస్, గట్టు రమేష్, ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్, శివ, రామకృష్ణ, కెఎస్.వాసు, స్వప్న, దీప్తి, రీషిత తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

**– మండల అభివృద్ధిలో ఎంపిడిఓ పాత్ర కీలకం**

*చందుర్తి, ప్రభాతవార్త.*

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్‌లు అన్నారు. చందుర్తి ఎంపిడిఓ రవీందర్ బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్లగా, చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు, పదవీ విరమణలు సహజమేనని అన్నారు. ఎంపిడిఓ రవీందర్ వృత్తిలో ప్రభుత్వ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి మెలిసి ఉండేవారని గుర్తు చేశారు. నాలుగున్నర సంవత్సరాల పాటు మండల అభివృద్ధికి ఎంపిడిఓ రవీందర్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాస్, వైస్ ఎంపిపి అబ్రహ్మాం, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, రామన్నపేట మాజీ సర పంచ్ దుమ్ము అంజయ్య, నాయకులు పులి సత్యం, పోతరాజు నగేష్, దేవస్వామితోపాటు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

*నల్లబెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



లక్కమారి రెడ్డి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర మల్లారెడ్డితో పాటు గోనె మల్లారెడ్డి, గాదె మోహన్ రెడ్డి, గోనె సంతోష్ రెడ్డి, కడదురు సంపత్ రెడ్డి, పెంతల శ్రీకాంత్ రెడ్డి, నాగిరెడ్డి కొనకటి కుమార్ రెడ్డి, ఎరుకల నరేష్ రెడ్డి, మంద లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు వరంగల్ జిల్లాకు ఆదర్శనీయం

**-కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారుల సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :*





కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పీఎం పోషణ అభియాన్, రైతుబంధు, తెలంగాణ హరితహారం తదితర పథకాల అమలుపై ఈనెల 6నుంచి 13వరకు రెండు బృందాలు రాయపర్తి, పర్వతగిరి, దుగ్గొండి, గీసుకొండ మండలాల్లో పర్యటించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమావేశమయ్యారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్‌కు సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ ట్రైనింగ్ కొరకు విచ్చేసిన కేంద్ర ప్రభుత్వ సెక్షన్ ఆఫీసర్స్ వరంగల్ జిల్లాలో సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నందు కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమావేశమయ్యారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పీఎం పోషణ అభియాన్, రైతుబంధు, తెలంగాణ హరితహారం తదితర పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించిన అభివృద్ధి పథకాల తీరుతెన్నులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెక్షన్ ఆఫీసర్స్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో సమర్ధవంతంగా అమలులో వరంగల్ జిల్లా ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డీఆర్‌డీఓ సంపత్‌రావు, మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వరంగల్ యూనిట్ మేనేజర్ కుమారస్వామి సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ముత్తారం ఎంపిడిఓ ఘన సన్మానం

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండల ఎంపిడిఓ విధులు నిర్వహిస్తున్న కలికోట శ్రీనివాస్ రాజన్నసిరిసిల్ల జిల్లాకు ఇటీవల బదిలీ అయ్యాయి. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య అధ్యక్షతన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్‌ను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. మండలంలో ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్, ఎంపిఓ బైరి వేణుమాదవ్, కారోబార్లు జక్కుల మల్లికార్జున్, ఎన్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ తదితరులున్నారు.



# వాహనం ఢీ కొని జాతరకు వెళ్ళే భక్తుడు దుర్మరణం

**-జాతరలో రెండు విధమైన దుర్ఘటన**

**-మేడారం వెళ్ళే రోడ్డులో అడవికి వెళ్ళే దారి వద్ద పడి ఉన్న వ్యక్తి**

*మేడారం, ప్రభాతవార్త :*

వాహనం ఢీ కొని జాతరకు వెళ్ళే భక్తులు దుర్మరణం చెందిన సంఘటన మేడారం వెళ్ళే రోడ్డుకు ఆదివారం రాత్రి జరిగింది. ప్రయాణికులు తెలిపిన విధంగా మహాజాతరకు వాహనాలలో భక్తులు వెళ్తున్నారు. వేలాది వాహనాలు తాడ్వాయి మీదుగా మేడారానికి రాత్రి అనకుండా వెళ్తున్నాయి. ఆదివారం మధ్యాహ్నం తాడ్వాయి నుండి మేడారం వెళ్ళే రోడ్డుపై వ్యక్తి మృతిచెంది కనిపించాడు. తలకు, కాళ్ళకు తీవ్రంగా గాయాలు తగిలి ఉన్నాయి. ఈ సంఘటన కామారం సమీపంలోని సారలమ్మ గుడికి ఫర్లాంగ్ దూరంలో వాహనం ఢీ కొని వెళ్ళింది. రోడ్డు పక్కన అడవిలోని ఎడ్ల బండ్లు వెళ్ళేదారిలో పడి ఉన్నాడు. ఈ విషయం చూసిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం తెలిపాడు. ఈ క్రమంలో పోలీసులు సంఘటన



స్థలానికి చేరుకునే లోపలే అంబులెన్స్‌లో వచ్చి సీరియస్‌గా ఉన్న ఆ వ్యక్తిని ములుగు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించే సమయంలో మృతిచెందాడు. మృతదేహం ఆసుపత్రిలోనే ఉందని కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వస్తే తాడ్వాయి పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

*గార్ల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త:*

శేరిపురం ఎంపిటిసి బట్టు నాగరాజు గార్ల మండల పరిషత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మండల ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పురవీధుల గుండా విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపిగా బట్టు నాగరాజు ఎంపికగా మండల పరిషత్ కార్యాలయం నుండి డిజెసౌండ్‌సిష్టం, టపాసులు, బాణాసంచా కాల్చుతూ ప్రధాన పురవీధుల గుండా విజయోత్సవ ర్యాలీని ఘనంగా సంబురాలు చేశారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సి లక్ష్మీ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపిటిసిలు మాళోత్ వెంక్టట్‌లాల్, ధనియాకుల రాజకుమారి, ఆలోత్‌పరేంగన్, మన్నేపల్లి సుగుణాదేవి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మండల నాయకులు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, హాతీరాం, బాదావత్ రవి, కోలకుమార్, యాకూబ్‌పాషా, మన్నేపల్లి సైదయ్య, భూక్య రాంసింగ్, సుందర్, పాల్యి కిషన్, మాజీ సర్పంచులు జాటోత్ రమేష్, కిషన్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయాలి

## కరపత్రాన్ని ఆవిష్కరించిన చైర్మన్, సభ్యులు

*పెన్‌పహాడ్,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండలంలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో గుట్టల మద్యన ప్రధాన రహదారి వెంట కొలువై ఉన్న గిరిజనుల ఆరాధ్యదైవం సమ్మక్క సారలమ్మ జాతరను ఈ నెల21 నుండి 24 వరకు నిర్వహిస్తుండగా,ఈ జాతరకు భక్తులు విశేషంగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలయ కమిటి చైర్మన్ నాతాల వెంకటరెడ్డి ,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, మాజీ సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డిలు కోరారు.సోమవారం సమ్మక్క సారలమ్మ జాతరకు సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ఈ జాతర సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కోలాట, డాన్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిదంగా దేవినేని బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా ఆలయ కమిటీవారికి తెలియజేసి తమ టీము పేరు నమోదు చేసుకోవాలని కోరారు.క్రీడాకారులకు భోజన వసతి కూడా ఉంటుందని, గెలుపొందినవారికి బహుమతి ప్రధానాలు ఉంటాయిన్నారు.ఈ జాతరకు



తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ శ్రీరాములు,మధుసూదన్‌రెడ్డి, దొంతగాని గోపయ్య, కుందూరి ప్రభాకర్‌రెడ్డి, బచ్చలకూరి రామచంద్రు, షేక్ బేగంజాన్ పాషా, మండాది పాపయ్య, బెల్లంకొండ దాంగే ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేయాలి

**చిరందాసు దనుంజయ్**

*రామన్నపేట, ఫిబ్రవరి12 ప్రభాతవార్త*



ప్రభుత్వం కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్‌లకు విధిస్తున్న ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నియమనిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని సభ్యులకు సూచించారు. డ్రగ్గిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు రమేష్, జిల్లా కోశాధికారి కె.భాస్కర్, జిల్లా సంయుక్త కార్యదర్శి జి.శంకరయ్య, చెటుప్పల్ మండల అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి,, సి.హెచ్ గోపి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు విటమిన్ ఏ ద్రావణాన్ని తాగించాలి

*నూతనకల్,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



చిన్న పిల్లలు రేచీకటి రాకుండా విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించి వారిని రేచీకటి బారినుండి కాపాడాలనిఉ ఏఎన్‌ఎం పుష్ప అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నపిల్లకు విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించారు.అనంతరం మాట్లాడుతూ ఈ ద్రావణాన్ని 9నెలల నుండి 5 సంవత్సరాల వయసుగల పిల్లలకు త్రాగించవచ్చని , 9 నెలలనుండి 12 నెల వరకు 1ఎంఎల్, 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు 2ఎంఎల్ ద్రావణాన్నా తాగించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల రాజేశ్వరి,దేవిరెడినడ రేణుక,సంతోష, రహిమా,నాగలక్ష్మి, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో వ్యాపారి మృతి

*నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి డౌలగర్ గోపినాథ్(74) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. 45 సంవత్సరాలుగా పట్టణంలో గోపినాథ్‌పేరా వర్క్‌షాపు నిర్వహిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఎంతో సుపరిచితుడిగా ఉన్న గోపినాథ్ హఠన్మరణం చెందడంతో ఈ ప్రాంత ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఎలక్ట్రీషియన్, వైండింగ్ వర్క్, కరెంటు మోటర్ల రిపేర్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా మంచి ప్రావీణ్యత కలిగిన వ్యక్తిగా పేరుపొందారు. నిత్యం ఎంతో మంది వినియోగదారులతో స్నేహపూర్వకంగా మెలిగే గోపినాథ్, హఠాత్తుగా మృతిచెందడంతో ఆయన అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. 11వ వార్డు అంగడి బజార్‌లో ఆయన పేరుమీదనే వర్క్‌షాపు నిర్వహించేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు, కూతుళ్ళ ఉన్నారు.

## పాఠశాలకు క్రీడా వస్తువులు పంపిణీ

*మోతె,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



నామవరం గ్రామంలో కీసర విజయ్‌పాల్‌రెడ్డి ప్రాథమిక పాఠశాలకు సోమవారం 10వేల రూపా యల విలువ చేసే క్రీడా సామాగ్రీని అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు విజయపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కిషోర్, ఉపాధ్యాయులు దేవి ద్, సురేష్ కుమార్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం

*నూతనకల్,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని 1వ,4వ అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ సూపర్వైజర్‌లు మంజులత, పద్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందజేసే పౌష్టికాహారాన్ని బాలింతరలు, చిన్నారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, రహిమా, రఫియా, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

*మోతె,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండల ఎస్ఐగా బి. యాదవేందర్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ,బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. నూతన ఎస్ఐకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు సూర్యాపేటకు బదిలీపై వెళ్లారు.

# మనుషుల్ని మింగుతున్న చెరువులు

**-అక్రమ మట్టి తవ్వకాలతో ఏర్పడుతున్న గుంతలు**

**-మాముళ్ల మత్తులో అధికార యంత్రాంగం**



మల్హర్‌రావు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో కాకతీయుల కాలం నుండి నూరు చెరువులు ఉన్నట్లు గర్వంగా చెప్పుకునే ప్రజలకు నేడు అవే చెరువులు జనాల ప్రాణాలు తీసే మృత్యుకుహలుగా తయారయ్యాయి. గడచిన దశాబ్దకాలంలో తాడిచర్ల, చెట్టు పక్కల గ్రామాలలో భూముల ధరలకు రెక్కలు రావడంతో భూ యాజమానులు తమ భూమిని పూర్తిగా వినియోగంలోకి తీసుకొచ్చారు. దీంతో మట్టి కరువు రావడంతో చెరువులనే లక్ష్యంగా చేసుకున్న మట్టి వ్యాపారులు చెరువులను 10నుండి 20ఫీట్ల లోతుకు తోడుతూ వచ్చిన మట్టిని, మొరాన్ని నూతన భవనాల, పరిశ్రమలకు, రోడ్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా చెరువులో అంత లోతు గుంతలు ఉన్నాయని తెలియని సాధారణ ప్రజలు వివిధ కారణాలతో చెరువులోకి వెళ్లినప్పుడు అకస్మాత్తుగా ఒకేసారి గుంతలలో పడడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డ సంఘటనలు ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో జరిగినా కానీ ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు శాఖలు గానీ అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. సదరు అధికారులకు మట్టి వ్యాపారులకు మద్య మాముళ్ల బంధం గట్టిగానే ఉన్నట్లు ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆదివారం ఇదరే తరహాలో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడంతో సంఘటన స్థలానికి వచ్చిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, మట్టి తరలిస్తున్న వారు ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దని కాటారం సిఐ ఈ.నాగార్జున రావుకు సూచించారు. ఇప్పటికైనా అధికారులు మేల్కోని చెరువుల్లో అద్దు అదుపు లేకుండా మట్టి తరలిస్తున్న వారిని కట్టడి చేసి ప్రజల విలువైన ప్రాణాలను కాఆపదాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.




## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం..

**-వాహనదారులకు తీరనున్న ఇంధన బాధలు**

మల్హర్‌రావు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌పి కంపెనీ వారి ప్రశాంతి ఫిల్లింగ్ స్టేషన్‌ను సోమవారం సేవలు ప్రారంభించింది. గత కొంతకాలంగా పెట్రోల్ డీజిల్‌కు ఇబ్బంది పడుతున్న తాడిచర్ల, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఇంధన బాధలు తప్పనున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన ఇంధనాన్ని అందిస్తామని ప్రొప్రైటర్ వేల్పుల రమేష్ తెలిపారు.

## ప్రధాని మోడీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-బిజేపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాల్‌రెడ్డి**

కాటారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బిజేపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాల్ రెడ్డి అన్నారు. సోమవారం కాటారం మండలంలోని గంగారం గ్రామంలో ప్రధాని మోడీ పథకాల గురించి వారు వివరించారు. పిఎం సమ్మాన్ నిధి ద్వారా రైతు కుటుంబాలకు రూ.6,000/-లు వారి ఖాతాలో రైతు కుటుంబాలకు సంవత్సరానికి గాను జమచేస్తున్నట్లు తెలిపారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం చేసిన గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజేపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బందం మల్లారెడ్డి, రాజిరెడ్డి, వెంకటేష్ గౌడ్, సాయిరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## 108 అత్యాధునిక పరికరాల టెక్నాలజీపై అవగాహన

మహాముత్తారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



నూతనంగా ఏర్పడినటువంటి 108 నియోనటల్ అంబులెన్స్ పై సోమవారం మహాముత్తారం పిహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు 108-జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టినటువంటి పిల్లల నుండి మూడు సంవత్సరాల వరకు వారికి ఏవిధంగా ఉపయోగించుకోవాలో, దానిలో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించారు. అదేవిధంగా 108సర్వీస్, 102 సర్వీస్ కూడా అదేవిధంగా ఎఫ్‌హెచ్ఎస్(పార్థీవ వాహనం) సర్వీస్ కూడా ఉపయోగించుకోవాలని అవగాహన డెమో కార్యక్రమాన్ని చేశారు. కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రాజు పైలట్ రాజశేఖర్, సంపత్, ఏఎన్ఎంలు, ఆశాలు, మెడికల్ అధికారి సందీప్ పాల్గొన్నారు.

## ఏవైయు సొసైటీ జిల్లా ఉపాధ్యక్షునిగా కేశారపు సురేందర్

మల్హర్‌రావు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఏవైయు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన కేశారపు సురేందర్‌ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా ఆల్ ఎంప్లాయిస్ వేల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కాళేశ్వరం జోనల్ నాయకులు కుమార్ యాదవ్, బండి సుధాకర్‌లను సురేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బాధ్యతపై ఆల్ ఎంప్లాయిస్ వేల్ఫేర్ సొసైటీకి మంచిపేరు తీసుకు వస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏడబ్ల్యుయు మహిళ జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, మండల అధ్యక్షురాలు ఏనుగు నాగరాణి పాల్గొన్నారు.

# సైన్స్ పోటీలలో జిల్లా విజేతగా సౌజన్య

**-అభినందించిన ప్రధానోపాధ్యాయులు**

**పాశం సంజీవరెడ్డి**



మహాముత్తారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుతున్న పోటీలలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పాటల పోటీల్లో మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని చిర్ర సౌజన్య ప్రతిభ కనబరిచి, జిల్లాలోనే మొదటి బహుమతి పొంది, రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడి జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ మోహన్ లాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడంకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయికి ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని, ఇలా నిరంతరం విద్యార్థులలో ప్రతిభను గుర్తించి, అందుకొరకు నిరంతరం వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ ములుగుపల్లి పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జోరు సంతోష్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లోని ప్రజలలో మూఢనమ్మకాల పట్ల అవగాహన కలిగి, విజ్ఞాన శాస్త్రంతో అభివృద్ధి చెందాలని విద్యార్థులను చైతన్య పరిచే విధంగా బోధిస్తున్నామని అన్నారు. విద్యార్థిని చిర్ర సౌజన్యను ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి, భోజ్య నాయక్, దాసరి రాజేంద్రప్రసాద్, దేవనేని బాలరాజు, జోరు సంతోష్, మోరె సదానందం, గుగ్గిళ్ల రమేష్, కుక్కల పున్నం, మోహీన్, రాజు, దేవేందర్, బోనాల వెంకటేష్, బాపురెడ్డిలు అభినందించారు.

## కాటారంలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్యక్రమాలు

**-పనులను పర్యవేక్షించిన ఎంపిపి పంతకాని సమ్మయ్య**

కాటారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర మంత్రి మండలి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించనున్నారని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య తెలిపారు. ఈనేపథ్యంలో కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడళ్లల్లో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను గ్రామ పంచాయతీ సిబ్బందిచే చేపించారు. ప్రత్యేక సిబ్బందితో చెత్తా చెదారాన్ని తొలగించి, రోడ్డుకు ఇరువైపులా గల పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు నేటి పర్యటనను విజయవంతం అయ్యేలా చూడాలని ఎంపిపి ఆదేశించారు. ఎంపిపి సమ్మయ్యతో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, నాయకులు దేవేందర్, రామ్‌నారాయణ, దుర్గారావు, పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# వరంగల్ బస్టాండ్ నుండి మేడారంకు బస్ సౌకర్యం కల్పించాలి



ప్రభాతవార్త-కరీమాబాద్:

వరంగల్ బస్టాండ్ వద్ద తాత్కాలిక మేడారం బస్టాండ్ పనులు నడుస్తున్న వైనం, మేడారం జాతర పెద్ద సవాల్‌గా స్వీకరించిన, ఆర్టీసీ అధికారులు, పోలీస్ సిబ్బంది ఇటు రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇరువైపుల నుండి అమ్మ వారి భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని ఖిల్లా వరంగల్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ రామోజు రాజు అన్నారు. చుట్టుపక్కల చాలా పల్లెటూరులు ఉండడం పెద్ద సంఖ్యలో జనం వస్తారు, బస్టాండ్ చాలా చిన్నగా ఉండడం పెద్ద సవాల్‌గా మారింది. మంచినీటి వసతి, ఎండ కొట్టకుండా తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు. స్పెషల్ బస్‌లు నడిచే అంతవరకు వరంగల్ బస్టాండ్ నుండి మేడారంకు బస్‌లు నడిపించాలి అని ప్రయాణికులు కోరుకుంటున్నారు. హన్మకొండ వెళ్లి ఎక్కడానికి ఇబ్బంది పడుతున్న వరంగల పబ్లిక్ ట్రైన్‌కి వచ్చిన వారికి ఇబ్బంది కలుగుచున్నదని అన్నారు.

## దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీని చేసేంత వరకు కృషిచేస్తాం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



కేయూలో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల కార్తిక్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జిలుగా గొట్టిముక్కల రమాకాంత్‌రెడ్డి నియమితులు కాగా హన్మకొండ జిల్లా యూత్‌కాంగ్రెస్ సభ్యులు, యూనివర్శిటీ విద్యార్థులు వివిధ మండలాల అధ్యక్షుల సమక్షంలో ఆయనను సోమవారం ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏవిధంగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి విద్యార్థులు, యూత్‌కాంగ్రెస్‌నాయకులు కృషి చేశారో అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం నియమించిన ఎంపీ అభ్యర్థులను పార్లమెంట్‌కు పంపించేంత వరకు బాధ్యత వహిస్తూ విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు పోరాడి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చసేంత వరకు మావంతు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పల్లె రాహుల్‌రెడినడ, భీమా వినయ్‌కుమార్, రంగు సుదీర్, రాంకిగౌడ్, పరిణామ్ అరుణ్‌రెడ్డి, సేవాగ్, వరుణ్‌బాబు, జన్ను పృథ్వి, పాషా, సుందర్, నాయకులు కుమార్, రమేష్ టోని, పవన్‌కల్యాణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తమార్కండేయ స్వామి జయంతి వేడుకలు

కాజీపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

సోమిడి భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో భక్త మార్కండేయ స్వామి జయంతి వేడకలను అధ్యక్షుడు గుర్రపు కోటేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాలాభిషేకం చేసి స్వామివారికి పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. చుంచు చంద్రయ్య, బోయిని కుమార్, సుంచు శ్రీహరి, జక్కుల మల్లేశ్, గుర్రపు చంద్రశేఖర్, దేవులపల్లి సదానందం, పాషకాంటి సత్తయ్య, గుర్రపు నాగరాజు, అడిగొప్పుల రాజు, కోడం యాకయ్య, గుర్రపు రాజు, కిషన్, కందగట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



ప్రజావాణిలో ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 53దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూశాఖ, మున్సిపాలిటీకి ఎక్కువగా ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవో వాసుచంద్ర, డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగహక్కుల దండోర వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గనిపాక ప్రదీప్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

మాదిగహక్కుల దండోర వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గనిపాక ప్రదీప్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ నియమించారు. ఆదివారం సుబేదారి యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోజరిగిన మాదిగ హక్కుల దండోర (ఎంహెచ్‌డి) సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ పాల్గొని మొగిలిచర్ల గ్రామానికి చెందిన గనిపాక ప్రదీప్ మాదిగను వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తు నియామక పత్రం అందచేశారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ జాతి హక్కులు, అభివృద్ధికోసం నిస్వార్థంగా పోరాడుతానని తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలి

- బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా

వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా అధికారులకు సూచించారు. వరంగల్ చౌరస్తా, పోస్టాఫీసు, రామన్నపేట, పిన్నవారి వీధి, బట్టలబజార్, ఓల్డ్‌బీట్ బజార్, అండర్ రైల్వేబ్రిడ్జి ప్రాంతంలో సానిటేషన్ స్థితిగతులను ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుపా సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓల్డ్‌బీట్ బజార్ ప్రాంతంలో అపరిశుభ్ర వాతావరణంలో దుకాణాలు నిర్వహిస్తున్న ఇద్దరు ఉల్లిగడ్డల వ్యాపారులకు ఫెనాల్టీ విధించాలని ఆరోగ్యాధికారిని ఆదేశించారు. అనంతరం ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రంగా ఉండేలా చెత్త నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. కాగా, 27వ డివిజన్ కార్పోరేటర్ అనిల్‌కుమార్ స్థానికంగా ఉన్న సమస్యలను ఇన్‌చార్జి కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. స్మార్ట్ సిటీ పైపుల వల్ల తమ డివిజన్‌లో చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటివల్ల పైపులలో సీల్ట్ పేరుకపోయి నీటిసరఫరా సక్రమంగా జరగడం లేదని, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వరంగల్ బస్టాండ్‌ను ప్రస్తుతం మేడారం జాతర పాయింట్‌గా వాడుతున్నారని, అక్కడ రోడ్డు విస్తరణ జరగకపోవడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, గోల్డెన్ త్రిషోల్డ్ పాఠశాల ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌ఓ డా.రాజేశ్, ఈఈ శ్రీనివాస్, డీఈలు సారంగం, రవికిరణ్, సానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఈలు సతీష్ హబీబ్, సౌజన్య పాల్గొన్నారు.




## జాతీయస్థాయి కరాటే పోటీలలో కెజిబివి పర్వతగిరి విద్యార్థులు

పర్వతగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్ నందు శోటకన్ జపాన్ కరాటే డు ఇండియా హోంబు సంస్థ ఆధ్వర్యంలో క్యోషి రచ్చ శీను బాబు జాతీయ స్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో కెజిబివి పర్వతగిరి విద్యార్థులు 37 మంది పాల్గొన్నారు. వీరు 13 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్, 14 బ్రంజ్ మెడల్స్ సాధించారు. ఈ విద్యార్థులను సిడివో ఫ్లోరెన్స్ మేడం, స్పెషల్ ఆఫీసర్, నాజీయా సల్మా, కోచ్ పార్థసారథి మరియు ఉపాధ్యాయునిలు అభినందించారు.

## పోపా ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

ప్రభాతవార్త-కరీమాబాద్:




వరంగల్ జిల్లా పోపా పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివనగర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీమంతుల శ్రీనివాస్ హాజరై పూల మాలతో మార్కండేయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మాశాలి వంశ మూలపురుషుడు మార్కండేయుడు అని, చిరంజీవి అని సృష్టికి ఆది వంశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆజు, గోవింద్, మాతౌటి అశోక్ కుమార్, గజ్జెల లింగమూర్తి, అంకం సత్యం, సింగం కుమార్, వెంకన్న, కిరణ్, రాజ్, మైనర్ బాబు, కృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్నొన్నారు.

## హయగ్రీవ చారి గ్రౌండ్స్‌లో వరంగల్-I డిపో తరపున మేడారం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2024 సందర్భంగా హన్మకొండ బస్టాండ్ సమీపంలో హయగ్రీవ చారి గ్రౌండ్స్‌లో మేడారం జాతరకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి భూమి పూజ చేశారు. వరంగల్-01 డిపో ఆధ్వర్యంలో హయగ్రీవ చారి ప్రత్యేక మేడారం క్యాంపులో నాలుగు క్యూలైన్లతో ప్రత్యేక కౌంటర్లు, త్రాగునీరు సదుపాయం, విచారణ కౌంటర్, పోలీస్ క్యాంపు, మెడికల్ క్యాంపు, అల్పాహారం కోసం క్యాంటీన్, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు. ఈ నెల ఫిబ్రవరి 18, 2024 ఆదివారం రోజు నుంచి ఈ హయగ్రీవ చారి మేడారం ప్రత్యేక క్యాంపు సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. క్యూరైలింగ్ డిజైన్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ పర్యవేక్షించారు. పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.140 ఛార్జి ఉంటుందని మహాలక్ష్మిలకు ఉచిత ప్రయాణమని తెలిపారు. ఇట్టి సదవకాశమునకు భక్తులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# మేడారం డైరెక్టర్‌గా నియామకం

### సీతక్కకు పాలాభిషేకం చేసిన ముంజాల
### మంత్రి సీతక్కకు ఎంతగానో రుణపడి ఉంటా
### ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు బిక్షపతి గౌడ్



ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో ఓ ఉద్యమకారుడిని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన తో పాటు ములుగు జిల్లా ఏర్పాటులో ఎంతో కీలకంగా ఉద్యమించిన ఏకైక వ్యక్తి ముంజాల బిక్షపతి గౌడ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చింది. మేడారం జాతర కమిటీ సభ్యుడిగా నియమించి అతడిని మంత్రి సీతక్క గౌరవించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముంజాల బిక్షపతి గౌడ్ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి సీతక్క చిత్రపటానికి సోమవారం ములుగులో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గుర్తించి తనకు తగిన ప్రాధాన్యత ఇచ్చి మేడారం జాతర కమిటీ సభ్యుడిగా నియమించినందకు సంతోషంగా ఉందని అన్నారు. తనను డైరెక్టర్‌గా నియమించే విషయంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి సీతక్కకు ఉద్యమ పాదాభివందనాలు తెలిపారు. విద్యార్థి దశ నుండే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి పీడీఎస్‌యులో పనిచేస్తున్న సమయంలో సీతక్కకు పరిచయమని, ఉద్యమ పోరాట ఫలితమే తనకు మంత్రి గుర్తింపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తప్పెట్ల కిషన్, బొచ్చు సాంబయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డీడీలు కట్టిన 543 మంది యాదవులకు గొర్రెలు పంపిణీ చేయాలి

### అఖిల భారత యాదవ మహాసభ వరంగల్
### జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్



ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : గత ప్రభుత్వం సూచనల మేరకు ములుగు జిల్లాలో గొర్రెల కోసం డీడీలు కట్టిన 543 మంది యాదవులకు గొర్రెలు పంపిణీ చేయాలని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్ అన్నారు. ములుగు లోని గాంధీ పార్క్ ఆవరణలో మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలోని యాదవులు గొర్రెల కోసం 18 నెలల క్రితం ఒక్కొక్క యూనిట్ కోసం రూ. 43,750 లు డీడీలు చెల్లించారని, ఇప్పటి వరకు గొర్రెల పంపిణీ జరుగకపోవడం దారుణమని అప్పులు తెచ్చి డీడీలు చెల్లించిన యాదవులు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం పరపతి సంఘాల అధ్యక్షులు బైకాని సాగర్ యాదవ్, చెదవాడ శ్రీనివాస్, వల్లాల నరసయ్య, మాదం సాగర్, గాదం కుమార్, సాయి, కత్తుల కుమార్, మల్లేశ్, రేసు యాకన్న, కొర్ల కొమురయ్య, వీరయ్య, రమేష్, సత్యనారాయణ, బాబురావు, శ్రీనివాస్, వెంకటప్పయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్స్ మంజూరులో అధికారుల నిర్లక్ష్యం

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్




ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్ మంజూరులో జిల్లా స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని డివైఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ములుగు జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బొచ్చు సంజీవ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రవీణ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ నిధులు విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా విడుదల చేశారని, విద్యార్థులకు మంజూరు చేయడంలో ఎస్సీ ఎస్టీ బీసీ అధికారులు (డి.డి) నిర్లక్ష్యం వలన విద్యార్థులకు స్కాలర్ ఫిషలు అందడం లేదని దీనితో విద్యార్థులు కళాశాలలో కట్టాల్సిన ఫీజుల విషయంలో అధిక వడ్డీలకు తెచ్చి కట్టాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. కళాశాల యజమాన్యాలు అడిగినప్పుడల్లా టెక్నికల్ ఇష్యూ అని వివిధ రకాల కారణాలు చెప్పి నెలలకు నెలలుగా తప్పించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైన విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని స్కాలర్ షిప్‌లను వెంటనే చెల్లించాలని లేని ఎడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రత్నం ప్రవీణ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు చంటి రవీందర్, నర్సింగ్, వేణు, నాగరాజు, అరుణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం




హసన్‌పర్తి ప్రభాతవార్త: హసన్‌పర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆధ్వర్యలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దొంగ చాటుగా తరలించిన నీళ్ల దొంగ కేసీఆర్ అని ధ్వజమెత్తాడు. చీకటి ఒప్పందాలు బయటపడకుండా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో అలైబలై జరుపుకొని నేడు కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడానికి నల్గొండలో మోసపు సభలు నిర్వహిస్తున్నాడని ఎద్దేవా చేశాడు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని జోష్యం చెప్పాడు. తన పదేళ్ల పాలనలో జరిగిన నీటి అక్రమాలు బయటపడతాయని అసెంబ్లీకి రావడం లేదని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తమ తప్పిదాలను తెలుసుకొని ప్రజలకు నిజం చెప్పాలని హితవు పలికాడు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పీఏసిఎస్సి చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి, మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీలు వెంకన్న, పోతరాజు ప్రభాకర్ శ్యామల, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, ఉప సర్పంచ్ శ్రీను, డివిజన్ అధ్యక్షుడు కిరణ్, అరెల్లి వెంకటస్వామి, రామరాజు, జన్ను రవీందర్, గొర్రె కిరణ్, పెద్దమ్మ నరసింహా రాములు, తాళ్ల మధు, పోలేపాక అశోక్, చరణ్ తేజ పాల్గొన్నారు.

# ములుగు వార్త

# మేడారంలో వ్యాపారులపై దౌర్జన్యం సరికాదు

### బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న




ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : తాడ్వాయి మండలం మేడారం జాతరలో చిరు వ్యాపారులపై దౌర్జన్యం చేస్తూ షాపులను తొలగించడం సరికాదని బిఎస్‌పి ములుగు నియో జకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న అన్నారు. అమ్మవార్ల ఆశీస్సులతో వ్యా పారం చేసుకుంటూ పూట గడ ుపుకుంటున్న పేద వ్యాపారుల పొట్ట కొట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన అధికారులను ప్రశ్నించారు. తక్షణమే వారి షాపులను పునర్నిర్మాణం చేసి వ్యాపారాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముల్కనూర్ సమ్మక్క దుకాణాల వేలంపాట



భీమదేవరపల్లి ప్రభాతవార్త: ముల్కనూర్ సమ్మక్క జాతర దుకాణాల వేలం పాట నిర్వహించడం జరిగింది. సోమవారం ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ చైర్మన్ మాడుగుల వీరస్వామి కొత్తకొండ ఆలయ ఈవో కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మక్క జాతర దుకాణాల వేలంపాటలో కొబ్బరికాయ అమ్ముకోవడానికి 1,16,000 ప్రత్యేక దర్శనం టికెట్లకు రూ.1,35,000 గద్దెలపై బెల్లం సేకరణకు రూ.50వేలు, లడ్డు, పులిహోర అమ్ముకోవడానికి రూ.లక్ష, కోళ్ల అమ్ముకోవడానికి రూ.40వేలు, పార్కింగ్ కొరకు రూ.25వేలలకు టెండర్ల ద్వారా దక్కించుకున్నారు. మొత్తం టెండర్ల ద్వారా ఆదాయం రూ.4,42,000 వచ్చిందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమటీ డైరెక్టర్లు, గ్రామస్తులు, వేలంపాట దారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, రక్త పరీక్షలు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ అసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా ప్రభుత్వ దవాఖానాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే రవాణా సౌకర్యం, ఉచిత మందులు, పారితోషకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, సిహెచ్‌వో సాంబయ్య, పిహెచ్‌వో మనోజ, స్టాఫ్ నర్సు సబిత, ఏఎన్ఎంలు రమణ, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్, చాణిక్య, సరస్వతి, రజిత, విజయలక్ష్మి, సునీత, కోమల, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండను విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యేలు

*హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 12:*
నేడు నిర్వహించే ఛలో నల్లగొండ కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు జాజుల సురేందర్, నోముల భగత్‌లు పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడుతూ నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాపాడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 60రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వానికి అప్పచెప్పుతుందన్నారు. కెఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదు అని చెప్పూనే శాసన సభలో కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానాలు ప్రవేశపెట్టడం అపార్టీ ధ్వంద వైఖరికినిదర్శనమన్నారు. ప్రాజెక్టులను అప్పగిస్తే భవిష్యత్‌లో 5 జిల్లాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదేనీళ్ల కోసమని, రాష్ట్ర ప్రజల ప్రయోజనమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. నేడు జరిగే భారీ బహిరంగ సభకు పార్టీలకతీతంగా రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ట్రెకార్ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీల



అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్, తాటి సత్యపాల్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, శ్రీకర్‌నాయక్, శంకర్‌నాయక్, మల్లిఖార్జున్, యాదయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

*మునగాల ప్రభాతవార్త:*
మునగాల మండల పరిధిలోని ఆకుపాముల 65వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న జియో పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం రాత్రి 2 గంటల సమయంలో తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం చెందిన సంకినేటి మోహన్, వెంకట



సత్యనారాయణ రాజు అతను భార్య దుర్గా నాగలక్ష్మి మనవడు నుండి హైదరాబాద్ వెళ్తున్నా టీఎస్ జీరో యుఈ 0929 గల అశోక్ లేలాండ్ వాహనం ఇంట్లో సామన్లు వేసుకొని హైదరాబాద్ దగ్గరలోని ఇబ్రహీంపట్నంకు వెళ్తుండగా మార్గమధ్యలో ముందు వెళ్తున్న ఎపి 39 టీఎల్ 7578 గల వాహనాన్ని అతివేగంగా ఢీ కొట్టడంతో దుర్గా నాగలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరుకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తూ కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై బైరెడ్డి అంజిరెడ్డి తెలిపారు.

# అక్షయ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 12:*
హాలియా మున్సిపాలిటీలోని అక్షయ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య మంత్రిగా వరుణ్‌సాయి బాధ్యతలను నిర్వర్తించగా ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులుగా, ఎమ్ఈవో, డీఈవో, కలెక్టర్, ఎమ్మెల్యే, విద్యాశాఖ మంత్రిగా లువురు విద్యార్థులు అలరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈఒక్క రోజులో తాము చాలా విషయాలు నేర్చుకున్నామని ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞ



తలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికి పాఠశాల యజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వహీద్, డైరెక్టర్ బిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ విద్యార్థినులకు కరాటేలో బంగారు పతకాలు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



వరంగల్ జిల్లా నర్సంపేట పద్మశాలి గార్డెన్‌లో జరిగిన షాను ఖాన్ జపాన్ నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ పోటీలలో స్థానిక కిట్స్ మహిళా కళాశాల విద్యార్థినీలు బంగారు పథకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ సోమవారం తెలిపారు. ఈ కరాటే పోటీలలో తమ కళాశాలకు చెందిన శైలజ అఖిల ధృతి ప్రథమ బహుమతిని, ప్రణీత పావనీలు ద్వితీయ బహుమతులను సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ, ఎక్డ మిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ఏవో కృష్ణారావు, కరాటే ట్రైనర్ మాధవి లత అభినందించారు.

# సిఐని శాలువాతో సన్మానించిన ధర్మ సమాజ పార్టీ నాయకులు

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*



ధర్మ సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జి మామిడి సైదయ్య (జగన్) నాగార్జునసాగర్ సిఐ బీసన్నను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు ప్రజా సమస్యలపై స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తూ భారత రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్‌పార్టీ సాగర్ టౌన్ ఇంచార్జి ఈశ్వర్, వివిధ మండలాల నాయకులు, సుమన్, బాలకృష్ణ, గోవర్ధన్, రవి, మహేష్, వెంకటేశ్వర్లు, సుధాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి, దంత వైద్య శిబిరం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్యాణి డెంటల్ క్లినిక్ కోదాడ, శరత్ మ్యాక్సీ విజన్ ఖమ్మం వారి సౌజన్యంతో సోమవారం స్థానిక హుజుర్‌నగర్ రోడ్ నందు నిర్వహించిన ఉచిత మెగా కంటి, దంత వైద్య శిబిరంకు ప్రజల నుండి అనూహ్యస్పందన లభించింది. నాలుగు వందలమందికి పైగా ప్రజలు పాల్గొని పరీక్షించుకోవటం జరిగింది. పాల్గొన్నవారందరికీ ఉచితంగా పరీక్షలు, స్కానింగ్‌లు, మందులు అందివ్వటం జరిగింది. ఈ వైద్యశిబిరాన్ని డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ రామారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగవీటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కొండల్ రెడ్డి, మేకల వెంకటరావు, షైదిమర్రి రమేష్, వంగవేటి అంబరీష్, వెంపటి ప్రసాద్, వెంపటి రంజిత్‌కుమార్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : పంజాల సురేష్‌గౌడ్


*బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీబీనగర్‌కు చెందిన సామాజిక వేత్త పంజాల సురేష్‌గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ లో చిన్న చిన్న ఉద్యోగాలకు రూ.లక్షలు లంచం తీసుకుంటున్నారని ఆరోపించారు. స్వీపర్, వాచ్‌మెన్ ఉద్యోగాలు సైతం స్థానికులకు కేటాయించడం లేదన్నారు. ఎయిమ్స్ కోసం ఎన్నో ఉద్యమాలను నిర్వహించిన యువతకు ఉపాధి కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎయిమ్స్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన భక్తులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మండలంలోని చిన్ననారాయణపురం సమపంలో కొండపై స్వయంభువుగా వెలసిన అతి పురాతన ముద్ద శంభులింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కొరకు నార్కట్‌పల్లి మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి పావని శ్రీనివాస్ దంపతులు రూ.10,116 విరాళం అందజేశారు. సోమవారం సందర్భంగా స్వామి వారికి పంచామృతాభి షేకములు, ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు అందోజు నరసింహ చార్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు సిగ విష్ణు, వేముల సత్తయ్య, కుందూరు మోహన్ రెడ్డి, బైరోజు సైదాచారి మరియు భక్తులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ నూతన ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్‌రెడ్డి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారిగా వి.శేఖర్‌రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరిలో ఎస్‌డిసి యూనిట్ -1లో పనిచేసిన శేఖర్‌రెడ్డి బదిలీపై చౌటుప్పల్‌కు వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ ఆర్డిఓగా పనిచేసిన



జగన్నాధరావు బదిలీపై ఎస్‌డిసి(ఎల్ఏ) యూనిట్-2కు బదిలీ అయ్యారు. కాగా నూతన ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్‌రెడ్డిని రెవిన్యూ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, బాణాల రాంరెడ్డి, రాజేష్, డివిజన్‌లోని పలువురు తహశీల్దార్లు, డిటిలు, ఉద్యోగులు తదితరులున్నారు.

# వేటగాళ్ల ఉచ్చుకు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృత్యువాత..

మొదటి పేజి తరువాయి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఏరియాలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో ఆదివారం గ్రేహౌండ్స్ పార్టీ కాటారంకు వచ్చి కాటారం శివారున దిగి 600మీటర్ల దూరంలోని బ్రాహ్మణవాగు పక్క నుండి అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా సుమారు రాత్రి 10:15నిమిషాల ప్రాంతంలో గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ ఆడే ప్రవీణ్(34) వేటగాళ్లు అడవిజంతువుల కోసం అమర్చిన 11కేవీ మెయిన్ లైన్ విద్యుత్ తీగలు ఎడమ చేతి మట్టకు, కుడి కాలు తొడకు పొట్టపై గాయాలై పడిపోగా వెంటనే అంబులెన్స్ ద్వారా భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు



తెలిపారు. మృతునికి భార్య లత, ఇద్దరు కుమారులు హర్ష, వివాన్‌లు ఉన్నారు. వెంటనే కుటుంబ సభ్యులకు, పై అధికారులకు సమాచారం అందించి గ్రేహౌండ్స్ పార్టీ వెంట ఉన్న ఏఆర్ కానిస్టేబుల్(స్పెషల్ పార్టీ) ఎం.లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. మృతుడు ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా సార్నూర్ మండలం రాజోలుగూడ గ్రామ వాసీగా తెలిపారు. జాతీయ రహదారికి అత్యంత దగ్గరలో ఆనుకొని 11కేవీ విద్యుత్ తీగలకు ఉచ్చులను అమర్చడంపై అటవీ అధికారులు ఏమేరకు విధులు నిర్వర్తిస్తున్నారో పలువురు చర్చించు కోవడం గమనార్హం. గతంలో కూడా వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చులకు బలైపోయిన సంఘటనలు ఉన్నాయి. ఏది ఏమైనా కానీ అటవీ శాఖ అధికారులు ఇంత పెద్ద ఎత్తున వేటగాళ్లు ఉచ్చులు బిగిస్తున్నా వారిని పట్టించుకొని చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు.

# ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో

*జనగామ టౌన్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :* జనగామ జిల్లాలో మూడవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు రెండవ రోజైన సోమవారం ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సంద ర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడవ విడత ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 405మంది విద్యార్థులు హాజరు కావాల్సి న ఉండగా 393మంది విద్యార్థులు హాజరు కాగా, 12మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యా ర్థులు 432మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 369మంది విద్యార్థులు హాజరుకాగా, 63మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సి న విద్యార్థులు 162 మంది కాగా, 160మంది విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజర య్యారు. ఒకేషనల్ పరీక్షకు 368మంది విద్యా ర్థులు హాజరుకావాల్సి ఉండగా 337మంది హాజరు కాగా, 31మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వ హించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్ జనగామ



పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, డీఈసీ సభ్యులు కె.ఆంజ నేయరాజు జఫర్‌గడ్‌లోని మోడల్ జూనియర్ కాలేజీతోపాటు ప్రభుత్వ జూనియర్ కాలేజ్, టీఎస్‌డబ్ల్యూ ఆర్‌జెపీసీ జఫర్‌గడ్ కళాశాలలను వారు సంద ర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

# ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

*మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా జమాండ్లపల్లి శివారు చంద్రు తండాకు చెందిన ఆంగోతు లింగమ్మ తన తండ్రి మరణించి 15సంవత్స రాలు అయిందని



మరణధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ మండలం మల్యాల శివారు రేగడితండాకు చెందిన గణేష్ తాను డిగ్రీ పూర్తిచేసి ఉపాధి లేక ఇబ్బందిలో ఉన్నానని తన అర్హతకు తగిన ఉద్యోగాన్ని ఇప్పించాలని కోరారు. బయ్యారం మండలం కోటగడ్డకు చెందిన నల్లబెల్లి శ్రీనివాస్ తన గేదె మూడు సంవత్స రాల క్రితం మరణించిందని ఇన్సూ రెన్స్ అధికారులకు వివరాలు ఇచ్చినా ఇంతవరకు స్పందన లేదని అట్టి ఇన్సూ రెన్స్ డబ్బులు ఇప్పించాలని కోరారు. గ్రీవెన్స్ లో మొత్తం 114 ధరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికై ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో జెడ్పీసీఈవో రమాదేవి, సిపిఓ సుబ్బారావు, ఆయాశాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన సాహిత్య జాతీయ అవార్డు అందజేత

**-హర్షం వ్యక్తం చేస్తున్న కుందనపల్లి వాసులు.**

*టేకుమట్ల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని మారుమూల కుందనపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న బహుజన సాహిత్య జాతీయ అవార్డు అందు కున్నట్లు ఆయన సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలోని సౌత్ ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ హాల్లో జయశంకర్ భూపాల పల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన సాహిత్య జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి




సుబ్రహ్మణ్యం, కేరళ రాష్ట్ర అధ్యక్షురాలు కళారాణి చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ యొక్క అవార్డుకు దేశ నలుమూలల నుండి వేలాది మంది అవార్డు గ్రహీతలు హాజరయ్యారు. సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ గ్రామీణ స్థాయి నుండి మండల, జిల్లా రాష్ట్ర స్థాయి వరకు అనేక సందర్భలలో ప్రజా సమస్యలపై పోరాడుతూ బహుజనుల ముద్దుబిడ్డగా ఎదిగినందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామంలోని గ్రామస్తు లందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో అత్యుత్తమైన జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా రాష్ట్ర నాయకులందరకి ప్రత్యేక కృతజ్ఞతలని, రాబోయే రోజుల్లో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి**

*ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :*



ప్రజావాణి దరఖా స్తులను సత్వరమే పరిష్క రించాలని ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా వాణి కార్య క్రమం జరిగింది. గ్రీవెన్స్ లో మొత్తం 7 దరఖాస్తులు రాగా అందులో 4 రెవెన్యూ, 3 ఇతర శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ అధికారిణి నాగపద్మజ, ఉపాధి కార్యాలయ అధికారి కుమార స్వామి, పశువైద్య అధికారి డా. విజయ భాస్కర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ అడిషనల్ ఏఆర్ ఎస్పిగా కుమారస్వామి

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు అడిషనల్ ఎస్పిగా సి.హెచ్ కుమార స్వామి నియమితు లైయ్యారు. ఈ సందర్భంగా సోమవారం బాధ్యతలు స్వీక రించారు. అనంతరం జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్‌జి పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అంద జేశారు. కుమార స్వామి గతంలో కొత్తగూడెం, నారాయణపేట, ములుగు, ఖమ్మం జిల్లా పోలీస్ కార్యాల యాల్లో విధులు నిర్వహించారు.

## విశేష పూజలందుకున్న అభయాంజనేయస్వామి

*ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఒడవాడ నందుగల శ్రీ అభయాంజనేయస్వామి సోమవారం భక్తులచే విశేష పూజ లందు కున్నారు. అభయాంజ నేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్స వం సందర్భంగా సోమవారం ఆలయ అర్చకులు ఉదయం గణపతి పూజ నిర్వ హించారు. అనంతరం అభ యాంజ నేయ స్వామివారికి పంచామృతాభిషేకం, అభిషేకాలు, అష్టోత్తర, సహస్ర నామార్చనలు, సింధూరార్చన, ప్రత్యేక హోమాలు నిర్వ హించారు. ఈ సందర్భగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. సాయంత్రం పురవీధుల గుండా హనుమాన్ శోభా యాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులు గరం గరం

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

టిఎస్‌ఆర్‌టిసి కార్మికులకు తీపి కబురని గత నెల రోజులుగా రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకరన చెబుతూ రావడం జరిగింది. 2017పిఆర్సి, 2021పిఆర్సి, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ వేగవంతం, ఉద్యోగ భద్రత తదితర అనేక అంశాలపై తీపి కబురు వస్తుందని ఆశపడ్డ ఆర్టీసీ కార్మికులకు నిన్న చేదు అనుభవం ఎదురైందని వరంగల్ రీజినల్ టిఎస్‌ఆర్‌టిసి కార్మికులు అన్నారు. ప్రభుత్వం కేవలం బాండ్ పైజలు ఇస్తామని ప్రకటించడం తప్ప మరి ఎటువంటి తీపి కబుర్లు లేకపోవడంతో కార్మికులు గరం గరంగా ఉన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడ్డామని కనీసం కొత్త ప్రభుత్వంలోనైనా మా ఆశలు తీరుతాయని అనేక మంది కార్మికులు నమ్మకంతో ఉన్నారు. చేసేదిలేక చివరికి ముఖ్యమంత్రి వద్దకు 14వ తారీఖున కార్మిక వర్గం హైదరాబాద్‌లోని ప్రజావాణి దగ్గరకు వెళ్లడానికి సిద్దమవుతున్నారు. గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టి కార్మికులను వంచించిన విషయం తెలిసిందే, కానీ కొత్త ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినవిధంగా రెండు పిఆర్సి లు, సిసిఎస్, పిఎఫ్ డడబ్బులు, ఉద్యోగ భద్రత, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ, యూనియన్ల పునరుద్ధరణ తదితర అనేక అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కోటి ఆశలతో ఆర్టీసీ కార్మికులు ఉన్నారు. కాబట్టి ఇప్పటికైనా మేడారం జాతరలోపు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు.

# రెచ్చగొట్టే విధానాన్ని మార్చుకోవాలి

**- ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వీకరిస్తున్నాం**
**- ప్రభుత్వం లోగోను మార్చడం కాదు... పరిపాలనలో మీ మార్పు చూపించండి...**
**- బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ హనుమ కొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్, హనుమకొండ జిల్లా జడ్పీచైర్పర్సన్ సుధీర్ కుమార్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ హనుమ కొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాకతీయుల తోరణం, చార్మినార్ చిహ్నాన్ని ప్రభుత్వ అధికారిక లోగో నుండి తీసివేయడం ఈ ప్రభుత్వ మూర్ఖత్వమేఅని అన్నారు. కేబినెట్ సమావేశంలో దీని ప్రస్తావన వచ్చినప్పుడు కేబినెట్ వ్యతిరేకించిందన్నారు. పోరు గల్లు లాంటి ఓరుగల్లు నగరంలో మేధావులు, శిల్పులు, కళాకారులు అందరు ముక్త కంఠంతో వ్యతిరేకి స్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తాను తీసుకున్నటువంటి నిర్ణయాలను ఖండిస్తు న్నామని అన్నారు. కాకతీయుల తోరణాను రకరకాల పేర్లతో పిలుస్తారని అన్నారు. కాకతీయుల పాలనలో ప్రజలు ఎంతో సుఃఖ సంతోషాలతో ఉన్నారని, టెంపుల్ టౌన్‌గా పేరుపొందిందని, చెరువుల నిర్మాణము ద్వారా అధిక సాగు చేసేవారని, ఇలాంటి వారి చరిత్రను రాబోయే తరాలకు తెలియజేసే విధంగా గత రాష్ట్ర ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్లేగు వ్యాది అంతమొందిన తర్వాత చార్మినార్ నిర్మించడం జరిగిందని, తెలంగాణ వాదులంతా కూడా ఆందోళన చెందుతున్నారని, క్యాబి నెట్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించేటువంటి తరునంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మంత్రులుగా ఉన్నటువంటి సీతక్క, సురేఖ వరంగల్ కీర్తిని రాష్ట్ర ముఖ్యమంత్రి తొలగిస్తారని అంటే వ్యతిరేకించ లేదని అన్నారు. వరంగల్ పౌరుషం మీలో లేదా అని ప్రశ్నించారు. అనేక మంది శిల్పు లు, గొప్ప చరిత్రకారులు రూపొందించి నటువంటి ఈ తోరణం తొలగించడం పట్ల రాబోయే రోజుల్లో తెలంగాణ వాదులు ఓరుగల్లు బిడ్డలతో మరో ఉద్యమం లేవనెత్తుతామన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ కూడా చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, సుందర్‌రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్‌గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, మైనార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నయిముద్దీన్, నాయకులు లక్ష్మీ నారాయణ, రవీందర్, కేశవరెడ్డి, కుద్దీస్, శ్రీధర్, జెండా రాజేష్, సురేష్‌తో పాటు పాల్గొన్నారు.

## మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో వృద్దులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: రెడ్ క్రాస్ హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్దులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవిశ్రీనివాసరావు, జిల్లా పాలకవర్గ సభ్యులు బిళ్ల రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్‌డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వం సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్దులకు ఇంటి వద్దనే సేవలను దించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సమాచార వైద్యశాల సేవలు అందించడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్దులకు బీపీ, షుగర్, కర్తపరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు అందించడం, ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్దులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో పొలసని అనిల్‌రెడ్డి, జి.రవీందర్‌గౌడ్, డా.టి.మదన్ మోహన్‌రావు, డా.మొహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, సాగర్, పవన్, నరసింహాచారి, శ్రీకాంత్, గ్రామస్తులు, వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్, టెన్త్ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి



తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుంచి ఇంటర్, మార్చి 18వ తేదీనుంచి పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అందుకు జిల్లాలోని పరీక్షా కేంనరదాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 26సెంటర్లలో 12,620మంది విద్యార్థులు హాజరవుతారని, అలాగే పదవ తరగతి పరీక్షలకు 54సెంటర్లలో 9455మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులలో పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సులను అందుబాటులో ఉంచాలన పరీక్షా హాలులో విద్యార్థిని విద్యార్థులకు క్షుణ్ణంగా తనిఖీచేసి లోపలికి పంపాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్, ప్రతీ పరీక్షా కేంద్రంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద వైద్యసిబ్బందిని మందులతో అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేవిధంగా చూడాలని, తాగునీటి వసతి, పరిశుభ్రత నిర్వహణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీసు బందోబస్తు ద్వారా పరీక్షా కేంద్రాలకు పరీక్ష ముగిసిన తరువాత పోస్టల్ శాఖకు జవాబుపత్రాలను సీల్‌చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో తరలించాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించాలని, జిల్లాలోని ప్రతీ పరీక్షాకేంద్రంలో సీసీకెమెరాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త : జిఆల్లలో హరితహారంలో మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో హరితహారం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత 2023సంవత్సరంలో లక్ష్యం మేరకు 25.95లక్షల మొక్కలు నాటడం జరిగిందని, అదేదిశగా 2024లో 25.85నిర్దేశించిన లక్ష్యాలు సాధించుటకు ప్రణాళికాబద్దంగా జిల్లాలోని అధికారులు కృషచేయాలని ఆదేశించారు. 2025సంవత్సరానికి హరితహారం కింద అవసరమయ్యే మొక్కల లక్ష్యాల ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రతీ శాఖకు నిర్దేశించే లక్ష్యంను పెండింగ్‌లేకుండా పూర్తిచేసే విధంగా కృషిచేయాలని అన్నారు. జిల్లాలోని సంబంధిత శాఖలకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలన్నారు. జిల్లాలో హరితహారం కింద మొక్కలు నాటడంతోపాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతీ మొక్కకు జియోట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీవాఖడే, జిల్లా అటవీశాఖ అధికారి అర్పణ, జిల్లా గ్రామీణాభివృద్ది శాఖ అదికారి సంపత్‌రావు, జిల్లాప ంచాయతీ అధికారి కల్పన, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు




## ఏనుమాముల సిఐగా పి.కిషన్ బాధ్యతల స్వీకరణ

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త




వరంగల్ పరిధిలోని ఏనుమాముల పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా పి.కిషన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, వరంగల్ ఏసిపి బోనాల కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. వారు పి.కిషన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సొంతపార్టీలోనే అసమ్మతిరాగం

**-మున్సిపల్ వైస్‌చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం**


**-కలెక్టర్‌కు తీర్మాణం అందజేసిన వార్డు కౌన్సిలర్లు**

మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



మహబూబాబాద్ మున్సిపాలిటిలో బిఆర్ఎస్ సొంతపార్టీలోనే అసమ్మతిరాగం నెలకొంది. ఈ మేరకు సోమవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్‌పై మున్సిపాలిటి వార్డు కౌన్సిలర్లు అవిశ్వాసం బలనిరూపణకై అనుమతించాలని జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. దీంతో చైర్మన్‌మీద కాకుండా వైస్ చైర్మన్ మీద అవిశ్వాసం పెట్టడం చరిత్రలో ఇదే మొదటిసారి అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితునిగా మెలిగిన వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసానికి ముందుకు రావడం ఎమ్మెల్యేను వైఖరిని దిక్కరించినట్లేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటి పరిధిలో 36మంది వార్డు కౌన్సిలర్లు ఉండగా అవిశ్వాసంపై 29మంది కౌన్సిలర్లు సంతకాలు చేయడం జరిగింది. సొంతపార్టీకి చెందిన వారే కాకుండా ఇతర పార్టీల వారు కూడా సంతకాలు చేశారు. ఇందులో సొంతపార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ కూడా సంతకం చేయడం కొసమెరుపు.

జనగామ వార్త



# 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

జనగామ టౌన్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త : ఈనెల 16న జరిగే కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయుసీ పిలుపునిచ్చింది. సోమవారం సీపీఐ జనగామ జిల్లా కార్యాలయంలో గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఏఐటీయుసీ బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్ధన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికసంఘాల నాయకులు హామాలీ దడువాయి. భవన నిర్మాణ రోజుకూలీలు, రైతుకూలీలు, వ్యవసాయ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రదర్శన పార్టీ




కార్యాలయం నుంచి రైల్వేస్టేషన్ మీదుగా నెహ్రూపార్కు నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు వెళ్లి అక్కడ సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మోటె శ్రీశైలం, సిహెచ్.యాకూబ్, జాయ నగేష్, కేమిడి మల్లయ్య, బుడిగె వీరస్వామి, రావుల సదానందం, గొట్టేటి రాజు, సాయిలు మల్లేశం, సీతారాంనాయక్, నాగరాజు, చంద్రశేఖర్, డి.రాజు, ఏర్పుల అబ్రహం సామెల్, రాములు పాల్గొన్నారు.

## బండనాగారంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

బచ్చన్నపేట, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :



మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను మండలంలోని బండనాగారం గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా నాయకులు జిల్లెల్ల దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నల్గొండలో కృష్ణా జలాల మీద పెట్టిన బహిరంగ సభను నిరసిస్తూ ఆయన దిష్టి బొమ్మను దగ్ధంచేశామన్నారు. రంగారెడ్డి ప్రాజెక్టుకు 2015లో శంకుస్థాపన చేసిన కేసీఆర్ పదవి అయిపోయే వరకు 40శాతం పనులను కూడా పూర్తి చేయలేదన్నారు. ఈ ప్రాజెక్టువల్ల మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు సాగునీరు అందించలేకపోయారని, ఏమొఖం పెట్టుకుని మళ్లీ నల్గొండకు వెళ్లుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు నిడిగొండ శ్రీనివాస్, బండకింది హరిబాబు, నూకల బాల్‌రెడ్డి, అల్వాల ఎల్లయ్య, ఈదులకంటి వెంకట్‌రెడినడ, జంగిలిస్వామి, ఇజ్జగిర రాములు, ఇమ్మడి రాజేష్‌ఖన్నా, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

తరిగొప్పుల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలంలోని స్థానిక జేఎల్ పాఠశాలలో చదువుతున్న స్థానిక గిరిజన వసతి గృహంలో ఉంటున్న విద్యార్థి లావుడియా చరణ్ సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్లుతున్నానని చెప్పి ఉదయం స్కూల్ లోపలికి వెళ్లకుండా కనిపించకుండా పోయాడు. స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థి తల్లిదండ్రులకు ఈవిషయమై తెలుపగా తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికి దొరకక పోవడంతో పోలీసులకు సమాచార అందించినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన పోలీసులు బాలాజీ, కనకరాజు, సాయంత్రం సమయంలో సదరు బాలుడు చరణ్ ఆచూకి తెలుసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

బచ్చన్నపేట, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ పూజారి గణపురం ఆనంద్, గ్రామ అర్చకుడు అర్వపల్లి క్రిష్ణశర్మ ఆధ్వర్యంలో హోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలో పద్మశాలి భక్తులతోపాటు గ్రామ మహిళలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ట్రాక్టర్‌పై స్వామివారికి ఊరేగింపుగా వెళిల చీరనేసి సమర్పించారు. ఆటపాటలతో భక్తులు ఉత్సవ ర్యాలీ హోరెత్తించారు. అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు, మార్కండేయ సమితి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర గోడపత్రికల ఆవిష్కరణ

తరిగొప్పుల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని బొంతగట్టు నాగారం, బొత్తలపర్రె గ్రామాల మధ్య ఏడుపోచమ్మ దేవాలయం వద్ద వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర వాల్‌పోస్టర్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ సోమవారం విడుదల చేశారు. ఎంపీటీసీ జూంలాల్‌నాయక్, జాతర నిర్వాహక చైర్మన్ రాజు, వైస్‌చైర్మన్ నామ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాం బాలయ్య, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నరసింహులు, దేవేందర్, రాజు, జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, మండల కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి, మర్రి ఓదేలు, బీమా, ఇంద్రారెడ్డి, కర్ణకంటి వీరమల్లయ్య, పొగాకుల ఎల్లయ్య, శ్రీనివాస్, జింక రాజు, బైరి శ్రీనివాస్, దోకి వెంకన్న పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

పాలకుర్తి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :




పాలకుర్తి మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 1993-94 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తాము చదివిన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కావాల్సిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఒకలక్ష రూపాయల వ్యయంతో అందించారు. అది పూర్తయి నేటికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుండడంతో వెంటనే మంచినీరు తాగడానికి అనువుగా ఈ వాటర్‌ప్లాంట్ మన పాఠశాలకు చెందిన 400మంది ఇద్యార్థులకు తాగునీరు అందిస్తున్నందుకు పాలకుర్తి పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు మైక్‌సెట్ అండ్ సౌండ్ సిస్టం బహుకరణ

పాలకుర్తి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త : పాలకుర్తి మండలం బొమ్మెర పాఠశాలకు మైక్‌సెట్‌తోపాటు సౌండ్ సిస్టమ్‌ను అదే గ్రామానికి చెందిన కొత్తోజు నాగచారి సోమవారం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా మహాకవి బమ్మెర పోతన మీద మమకారంతో బస్టాండ్ సమీపంలో నూతన విగ్రహాన్ని పెట్టడం జరిగిందన్నారు.



ఇప్పుడు నేను చదువుకున్న నా పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ఈరోజు పిల్లలకు పాఠశాల బృందానికి రూ.11వేల విలువగల మైక్‌సెట్ అందచేశారు. ఇంకా ముందు ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్‌రావు, మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మండలస్థాయి సమావేశం

తరిగొప్పుల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలంలోని స్థానిక గీతాశ్రమంలో సేవాలాల్ సేన మండలస్థాయి నూతన కమిటీ సోమవారం జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్, ఉపాధ్యక్షుడు ముడావత్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులుగా సభావత్ అల్పతినాయక్, ఉపాధ్యక్షుడు అజ్మీర కిషన్‌నాయక్, రాజు జాదవ్, ప్రధాన కార్యదర్శి గుగులోతు ప్రవీణ్‌నాయక్, బానోతు సుమన్‌నాయక్, కార్యదర్శి సభావత్ శ్రీను, సలహాదారులు భూక్య జాను, భూక్య ధనుష్ లను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సేవాలాల్ సేన సంఘం యొక్క సంస్థ గత నిర్మాణంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని సంఘాన్ని



మరింత పటిష్టం చేయుటకు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. పంచాయతీలోనెలకొన్న సమస్యలపై పరిష్కరించేందుకు తండాస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, గిరిజన శాఖలోని బ్యాక్‌లాగన పోస్టులను వెంటనే విడుదల చేయాలని, గిరిజన యూనివర్శిటీ పనులు వెంటనే పూర్తి చేయాలని, వచ్చే విద్యాసంవత్సరానికి గిరిజనులకు అందుబాటులోకి తీసుకరావాలని కోరారు. అదేవిధంగా గిరిజన తండా పంచాయితీలకు రెవెన్యూ పంచాయతీగా గుర్తించి గిరిజన అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని, మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, నూతన గ్రామపంచాయితీ ఏర్పడిన వాటికి నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈనెల 15న జరిగే సవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు మండలం నుంచి అధికసంఖ్యలో ఏకం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలోసేవాలాల్ సేన మండల నాయకులు గుగులోతు టోలియం, శ్రీకాంత్, సుమన్, రాందాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో మదర్స్ ల్యాండ్ హైస్కూల్ విద్యార్థి

*నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా సూర్య సోటోకాన్ కరాటే డు అకాడమి ఇండియా ఏటూరునాగారం నిర్వహించిన 6వ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2024లో నర్సంపేట మదర్స్ ల్యాండ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి ప్రతిభ ఆదివారం ఏటూరునాగారంలోని గిరిజన్ భవనంలో సూర్య సోటోకాన్ ఇండియా వారు నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నిర్వహించారు. ఈ పోటీల కొరకై వివిధ రాష్ట్రాల కరాటే విద్యార్థులు, మాస్టర్లు ఈ యొక్క జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో భాగంగా నర్సంపేట మదర్స్ లాండ్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి 9వ తరగతి చదువుతున్నటువంటి ఎం.విఘ్నేశ్వర చారిరిత్విక్ చందును 15 సంవత్సరాల బాలుల కటాప్ విభాగంలో అత్యున్నత ప్రతిభను కనబరిచి బంగారు



పథకాన్ని, 9 సంవత్సరాల బాయస్స్ కాటా విభాగంలో సాన్వ్విత రుషి పునీత్ సాయి వెండి పతకాలను సాధించగా మదర్స్ లాండ్ స్కూల్ విద్యార్థి విగ్నేశ్వర రిత్విక్ చంద్ర శాన్విత్, రిషి పునీతసాయిలను, మాస్టర్ షేక్ జానీని ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మంత్రి సీతక్క పలు రాష్ట్రాల కరాటే మాస్టర్లు, మదర్స్ లాండ్ స్కూల్ చైర్మన్ పి.రమేష్, ఉపాధ్యాయ బృందం, పలు రాష్ట్రాల కరాటే మాస్టర్లు అభినందించి బంగారు పథకాన్ని అందించడం జరిగింది. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మదర్స్ లాండ్ హైస్కూల్ కోచ్ మాస్టర్ షేక్ జానీ, మాస్టర్ పి.శ్రీనాత్, మంత్రి సీతక్క, మదర్స్ లాండ్ హైస్కూల్ చైర్మన్ పి.రమేషన, అభినందించారు.




## ఫిబ్రవరి 16వ జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

*నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



అఖిల భారత కార్మిక సంఘాల సమైఖ్య(న్యూ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయటం కోసం సోమవారం జరిగిన సమావేశానికి ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం హాజరై మాట్లాడుతూ భారత పాలకులు గత వందేళ్ల కాలంలో కార్మికులు సాధించుకున్న హక్కులను,సదుపాయాలను రద్దు చేస్తున్నారు.పని భారాన్ని పెంచుతున్నారు.బడాబడా పారిశ్రామిక సంస్థలు, కార్మికుల శ్రమశక్తి సృష్టించే అదనపు విలువను అధికారికంగా గుంజుకొన చూస్తున్న అతిథులకు తోడ్పడుతున్నారు. రైతులను, వ్యవసాయదారులను భూమి నుండి స్వయం వ్యవసాయం నుండి బయటకు గెంటివేసి,మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేయబోనుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బొల్లి శ్రీనివాస్, గాదం రవి, మెరుగు జనార్ధన్, గడ్డం శ్రీను,బాదావత్ చందర్, రాములు, కొమురయ్య, భూక్య రాజు, దప్పు భద్రు, ఎలిషాల దయాకర్, మేక రాజయ్య, బుర్రి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి ఎంపీడీవో బదిలీ

*నల్లబెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం, ప్రభుత్వం ఎంపీడీవోలను వారు పనిచేసే ప్రదేశాల నుండి మరోచోటికి బదిలీ చేసింది.ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండల ఎంపీడీవో నంద విజయ్ కుమార్ సోమవారం బదిలీ అయ్యారు.గత మూడు సంవత్సరాలుగా నల్లబెల్లి మండలంలోని ఎంపీడీవో విజయ్ కుమార్ విధులు నిర్వహించారు. కాగా నల్లబెల్లి మండల ఎంపీడీవో మరో అధికారి ఎవరు వస్తారో వేచి చూడాల్సిందే.

## కరాటేలో ప్రతిభ కనబరిచిన కస్తూర్బా బాలికలు

*నల్లబెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

కరాటే పోటీలలో నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఆదివారం నర్సంపేట పట్టణంలో చోటఖాన్ జపాన్ కరాటే టు ఇండియా హన్బు ఆధ్వర్యంలో నేషనల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలలో నల్లబెల్లి కస్తూర్బా గాంధీ బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఇందులో 32 మంది స్వర్ణ పథకాలు, 28మంది వెండి పథకాలు, 28 మంది విద్యార్థులు కాంక్ష పథకాలు సాధించారు.ఈ బాలికలను పాఠశాల ప్రత్యేక అధికారి సునీత అభినందించడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె సూచించారు.ఈ పథకాలను ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా అందించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ విజయ్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## మాఘ మాసంలోని మాఘ పూర్ణిమ,శివరాత్రి పండుగల ప్రత్యేకతపై త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*నర్సంపేట, ఫిబ్రవరి12, ప్రభాతవార్త*

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథములను మాఘ మాసం ప్రత్యేకతని పురస్కరించుకొని సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం బానోజీపేట, దాసరిపల్లి గ్రామంలలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ మాఘ మాసం శుక్ల చతుర్ధశ నాడు శివరాత్రిగా నిర్ణయించారు అని పూర్వ నిరాకార పరమాత్మకు గుర్తుగా గర్భగుడి అవసరం లేని నిరాకార పరమాత్మను ఈశ్వర లింగంగా చూపించారని తెలియజేశారు. అలాగే మాఘ పూర్ణిమ భగవంతుని జన్మను తెలియజేస్తుంది అని,సాకార భగవంతుడుకి గర్భగుడి ఉంటుంది అని దేవాలయముల సగుణో పాసన, నిర్గుణో పాసన వ్యత్యాసాలను తెలియపరుస్తున్నవని,కావున మాఘ మాసంలో



సగుణ,నిర్గుణ పూజల విశేషత తెలుసుకోవడం వలన ధర్మములేవో, అధర్మములేవో తెలుసుకోగలిగే విచక్షణకు అవకాశం ఉంది అన్నారు. త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక,మహబూబాబాద్ కమిటీ అధ్యక్షులు సభ్యులు కృష్ణవేని, రజిత, వీరస్వామి, లలిత, సుమలత, సుష్మ, హేమలత, పాపక్క, నవ్యశ్రీ, రేఖ, స్వరూప, వీరలక్ష్మి, సారయ్య, ఇందు, ధనలక్ష్మి, చిన్మయి, దొర, హర్షవర్ధన్, ఆర్యవర్ధన్, ధన్వికా రవి, కావ్య, హర్షిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంది

**-కరాటే మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం**

*దుగ్గొండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

గోల్డ్‌మెడల్ సర్టిఫికెట్లు పొందారన్నారు. చరణ్, లక్ష్మిప్రసాద్, రామ్‌తేజ్, అవినాష్, రామ్, చరణ్ శ్రీరామ్, హనిష్, అంజిలు కటాస్ విభాగంలో ద్వితీయ బహుమతులు గెలుపొందారన్నారు.



కరాటేతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందని పాఠశాల ప్రిన్సిపాల్ కోరోజు దేవేందర్ అన్నారు.మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల్లో సోమవారం నర్సంపేట పద్మశాలి గార్డెన్‌లో జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో శోటాకన్ జపాన్ కరాటే ఇండియా హంబు సంస్థ ఆధ్వర్యంలో రచ్చ శ్రీను బ్లాక్‌బెల్ట్ 7వ దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షిత్,విజయ్, రామ్‌చరణ్, భవ్యతేజ, అఖిల్, సిద్ధు, అక్షిత్ కుమార్, శ్రీమాన్, మణిదీప్, రేవంత్,హర్ష విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించి బ్రాంజ్‌మెడల్‌లో వికాస్, హర్షిత్, అఖిల్, వర్షిత్, సాయి, చరణ్, అఖిల్, అక్షిత్ కుమార్, రామ్‌చరణ్, రామ్ చరణ్‌ల్లో తృతీయ బహుమతులు గెలుపొందారు.ఆటలు భవిష్యత్‌లో ఎంతో మంచి మార్గాలను చూపిస్తాయ న్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మాన్, సురేష్, సుకుమార్, సోమరాణి,ప్రభాకర్, రాజు, సమత, కోటి, కిరణ్, రమేష్, కృష్ణమూర్తి, బషీర్,దేవేందర్, సందీప్, లక్ష్మణ్, సునీత, అనిత, ప్రేమలత, శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుతండాలో బోరుపంపు నిర్మాణం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మరాయినిపహాడ్ చంద్రుతండాలో సోమవారం బోరుపంపు నిర్మాణ పనులు చేపట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పీడీఎఫ్ నిధులతో మంజూరి అయిన బోరు పంపు నిర్మాణాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున నీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చేతిపంపు సదుపాయాన్ని తండావాసులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కే.పాపారావు, ఎన్.జోర్నేష్, ఎండి.నిజాం, హుజూర్, మంద నరేష్, మంద విజయ్, మంద రాజు, హరిలాల్, రాయన్న, సేవియా, దస్రు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే చేసి హద్దులు గుర్తిస్తాం

**-తహసీల్దార్ విశ్వప్రసాద్**

**-వార్త కథనానికి స్పందన**

*నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



మహబూబాబాద్ రోడ్డులో 121వ సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు గుర్తిస్తామని స్థానిక తహసీల్దార్ విశ్వప్రసాద్ తెలిపారు. సోమవారం వార్త దినపత్రికలో రూ.5కోట్ల భూమి కబ్జాకు యత్నం అనే శీర్షికతో వార్త కథనానికి స్పందించిన సర్వే నెంబర్ 121ని ఆనుకొని అసైన్డ్ భూములు ఉన్నాయని సర్వే కోసం ఏడిని రప్పించి రెండు రోజుల్లో సర్వే చేయించి ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాతుతామన్నారు. ప్రభుత్వ భూములలో ఎవరైనా కబ్జా చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గురుకులాల్లో తక్షణమే పదోన్నతులు బదిలీలు చేపట్టాలి

**-ప్రభుత్వ గురుకులాల**

**ఉపాధ్యాయ-ఉద్యోగ సంఘాల జేఏసీ**

*కాటారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

గురుకులాల్లో గత అయిదు ఏళ్ల నుండి ఎలాంటి బదిలీలు, పదోన్నతులు చేపట్టనందున ఉపాధ్యాయులు నష్టపోకుండా వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టిన తర్వాతనే నూనత నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వ గురుకులాల ఉపాధ్యాయ-ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..నేడు రాష్ట్రంలో వెయ్యికి పైగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు/కళశాలలు, డిగ్రీ, పిజీ కాలేజ్‌లు రాష్ట్రంలోని వివిధ యాజమాన్యం(ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్) క్రింద పనిచేయుచున్నట్లు తెలిపారు. నేడు ప్రభుత్వ గురుకులాలు ఎన్నో సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నావని ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ,



బీసీ, మైనారిటీ, జనరల్ ప్రభుత్వ గురుకులాల్లో పనిచేస్తున్న సుమారు ఇరవై వేల మంది ఉపాధ్యాయుల యొక్క పదోన్నతులు, బదిలీలు అనంతరం మాత్రమే నూతన నియామకాలు చేపట్టాలని, జీఓ317ను తక్షణమే పరిష్కారం చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ ఛార్జెస్ పెంచాలని, అన్ని గురుకుల సంస్థలను ఒకే యాజమాన్యం క్రిందికి తెచ్చి ప్రతి ప్రభుత్వ జీఓను తప్పకుండా అమలు చేయాలని, అన్ని గురుకుల సంస్థలకు ఒకే కాల నిర్ణయ పట్టిక, ఒకే స్టాఫ్ పాటర్న్ ఉండేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని, గురుకుల ఉపాధ్యాయులకు ప్యారిటి స్కేల్స్ వర్తింపజేయాలని, డైరెక్ట్ రిక్యూట్మెంట్ ద్వారా నియామకం పొందిన వారికి పే, సర్వీస్ ప్రొటెక్షన్ అమలు చేయాలని, డిప్యూటీ వార్డెన్ బాధ్యతలను ఉపాధ్యాయుల నుండి తొలగించాలని, గురుకులాల్లో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టీ.గురుకులం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రిన్సిపల్ జేకె బుచ్చయ్య, ట్రెట జాయింట్ సెక్రటరీ బి.రాజు, ట్రెట రీజినల్ సెక్రటరీ సిరిసిల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు కె.కల్పన, కె.రాజయ్య, వంశీ, శ్రవణ్, సారయ్య, సునీల్‌చ సర్దార్ సింగ్, గ్లాట,ట్రెస్ట నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం

**-టిప్పర్, జెసిపి పట్టివేత**

*చిట్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మైనింగ్, పోలీస్ అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపారు. ఈమేరకు ఆదివారం రాత్రి మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలించేందుకు యత్నిస్తుండగా మైనింగ్, పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపి జెసిబి, టిప్పర్ వాహనాలను సీజ్ చేసి అదుపులోకి తీసుకున్నారు. గత వారం రోజుల క్రితం చిట్యాల పోలీసు అధికారులు ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో స్మగ్లర్లు అదేతంతును కొనసాగించడంతో పోలీసులు తీవ్ర చర్యలకు ఉపక్రమించారు. ఆదివారం రాత్రి మైనింగ్, పోలీసులు మానేరు వాగు పరివాహక ప్రాంతాలపై దాడులకు దిగారు. దాడుల సందర్భంగా పోలీసులు కంటపడ్డ టిప్పర్, జెసిపి వాహనాలను సీజ్ చేసి చిట్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాడుల్లో మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రవీందర్, సీఐ, ఎస్ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలానికి దక్కిన అవార్డుల పంట..

*చిట్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*




బహుజన సాహిత్య అవార్డుల పంపిణీలో మండలానికి అవార్డుల పంట పండింది. బెస్ట్ టీచర్ అవార్డుకు ఒడితల హైస్కూల్‌కు చెందిన కరస్పాండెంట్ గొల్ల సతీష్ అవార్డు అందుకోగా, మండలకేంద్రానికి చెందిన ప్రైవేటు వైద్యుడు శ్రీనివాస్‌కు అవార్డులు దక్కడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ అవార్డులను బహుజన సాహిత్య అకాడమి నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎంపిక చేసి తిరుపతిలో సోమవారం అవార్డులను ప్రధానోత్సవం చేశారు. తమ సర్వీసులను గుర్తించి అవార్డులు ప్రధానోత్సవం చేసిన బహుజన సాహిత్య అకాడమి కమిటీకి సతీష్, శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.




## ఆరే కుల సంఘం మండల అధ్యక్షునిగా సాంభశివ రావు

*చిట్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



ఆరే కుల హక్కుల సమస్యల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆరే కుల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షుడు రాజు పిలుపునిచ్చారు. ఈమేరకు మండలకేంద్రంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా లాండే సాంభశివ రావు, ఉపాధ్యక్షులుగా గుండెకారి రమేష్, కుసుంభా సాంభయ్య, ప్రధాన కార్యద ర్శిగా లింగంపల్లి రమేష్, కోశాధికారిగా పెరువాల రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా నటికే రవీందర్, దోబిడి శ్రీనివాస్, ఇజ్జిగిరి సాంభయ్య, ముఖ్య సలహదారులుగా మూర్తల రాజేందర్, అడగానీ శ్రీనివాసులను ఎన్నుకోవడం జరిగిందని గౌరవ అధ్యక్షుడు రాజు తెలిపారు.

## రంగశాయిపేటలోని గ్రామదేవతలకు మేయర్ ప్రత్యేకపూజలు

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :*



రంగశాయి పేటలో నిర్వహిస్తున్న బొడ్రాయి (గ్రామదేవతల) ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి యాగశాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదబ్రాహ్మణులు బ్రహ్మశ్రీ వెలిదే ప్రదీప్‌శాస్త్రీ, బొడ్రాయి కార్యనిర్వాహక కమిటీ కన్వీనర్ కొల్లూరి యోగానంద్, సమన్వయ కమిటీ కన్వీనర్ గుండు పూర్ణచందర్, 42వ డివిజన్ కార్పోరేటర్ గుడు చందన పూర్ణచందర్, ఆర్‌వైఎఫ్ బాధ్యులు, ముత్తినేని రామమూర్తి, బీవీ రామకృష్ణ ప్రసాద్, ఎలుగు అశోక్, బజ్జూరి వీరేశం పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఇన్స్‌స్పెక్టర్లు

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతన ఇన్స్‌స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన సుబేదారి, మడికొండ, మామునూర్, ఏనుమాముల పోలీస్ స్టేషన్లకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు వాసుదేవ రావు, ప్రతాప్, రవికుమార్, కిషన్, శాయంపేట, నర్సంపేట రూరల్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్లు రంజిత్, శ్రీనివాస్‌తో పాటు టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లుగా బాధ్యతలు చెపట్టిన వేణు, వెంకటేశ్వరు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలు అందజేశారు.

## ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంల గోదాంల వద్ద ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ సోమవారం కొనసాగింది. ఈవీఎంల గోదాంల వద్ద కొనసాగుతున్న ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. మొదటి దశ తనిఖీ ప్రక్రియలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లను ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో తనిఖీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించి అదనపు కలెక్టర్ మహేందర్ జీ, హనుమకొండ ఆర్డీవో ఎల్.రమేష్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం మొదటి దశ తనిఖీ ప్రక్రియను పూర్తి చేయగా మంగళవారం ఉదయం వివిధ పార్టీల ప్రతినిదులు, ఈసీఐఎల్ ఇంజనీర్ల సమక్షంలో మాక్ పోల్‌ను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట, నడికుడ, దామెర తహశీల్దార్లు ఇస్లావత్ బావ్ సింగ్, గుండాల నాగరాజు, జ్యోతి వరలక్ష్మి దేవి, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, నాయబ్ తహసీల్దారులు సంతోష్, రామకృష్ణ తదితరులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయంలో అన్నదానం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



ముల్కనూర్ శివ భక్త మార్కం డేయ దేవాలయంలో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. దప్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి రాజు అధ్యక్షతన మార్కండేయ జయంతి ఉత్సవ కార్యక్రమం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు చిదురాల శ్రీనివాస్, గనుకులు బండారి శ్రీనివాస్, కమిటీ సభ్యులు లక్ష్మి నరసింహా స్వామి, సబ్బని రమేష్, ఐలయ్య, కోడూరు యాదగిరి, ఆడెపు రమేష్, రాపల్లి రాజు, రాపల్లి బిక్షపతి, పూజారి, బండరీ మొగిలి, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి బైక్‌ర్యాలీ

మహబూబాబాద్
నెహ్రూసెంటర్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో అన్నివర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని రేషపల్లి నవీన్, కుంట ఉపేందర్, కొత్తపల్లి రవి, శ్రీధర్, లింగ్యాలు కోరారు. సోమవారం సమ్మె విజయవంతానికై జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఎం.డి మహమూద్, ఆకుల రాజు, బిల్లకంటి సూర్యం, ఎస్.కె మదర్, పర్వత కోటేష్‌ల సమక్షంలో మున్సిపాలిటి పరిధిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడి అవలంభిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకులు ఐక్యంగా ప్రతిఘటన



ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. దేశవ్యాప్త, గ్రామీణభారతబంద్‌లో కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికసంఘాల నాయకులు వీరన్న, వెంకన్న, రాజన్న, దేవేందర్, జగ్గన్న, తాజ్‌పాషా, సాయిలు, నాగన్న, సత్యం, వెంకటేశ్వర్లు, ఎస్.కె బాబు, నాగన్న, బాలమల్లు, దన్వంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాము, అమీర్, లక్ష్మయ్య, వెంకన్న, రాజమౌళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ముదిరాజ్‌లకు సౌకర్యాలు కల్పించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ముదిరాజ్‌లకు సరైన సౌకర్యాలు కల్పించాలని మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక రైల్వేస్టేషన్ వద్ద పండ్ల వ్యాపారస్థులతో ఆయన మాట్లాడారు. విద్యాభ్యాసంలో రిజర్వేషన్లు లేక ముదిరాజ్‌లు వెనుకబడిపోతున్నారన్నారు. కొత్తప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నీరటి రాజు, దండు చిరంజీవి, రమణ, వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు దుండి శ్రీను, ప్రధాన కార్యదర్శి అశోక్, కృష్ణ, మహేష్, శ్రీనాథ్, పండ్ల వ్యాపారస్తులు యాకమ్మ, రేణుక, ఉమ, అలివేలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు ప్రత్యేక రక్షణచట్టం చేయాలి

కురవి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్రంలో రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి మదర్ డిమాండ్ చేశారు. సోమవారం పూసపాటి మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి రుణాలలో రజకులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీరనాడి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయలన్నారు. ఉచిత విద్యుత్‌ను 2 నుండి ఎల్టి 4కు మార్చాలన్నారు. రజక ఫెడరేషన్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి పాత జీవోను అమలు చేయాలని, 50సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం అశోక్, దుగ్గి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పున్నం సారయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పూర్ణ, శేఖర్, నాయకులు లింగన్న, భద్రయ్య, వెంకన్న, నరేష్, పృద్వీరాజ్, మధు, దాస్, శివ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల మండల పరిషత్ అధ్యక్షులుగా భట్టు నాగరాజు

గార్ల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త:



గార్ల మండలపరిషత్ అధ్యక్షులుగా శేరిపురం ఎంపిటిసి బట్టు నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డిఓ అలివేలు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన చేతులు ఎత్తే పద్ధతిలో ఎన్నిక నిర్వహించారు. మండలంలోని 11ఎంపిటిసిలకు గాను వైస్ఎంపిపితో కలిపి 9మంది ఎంపిటిసీలు కట్టెబోయిన శ్రీనివాస్, శీలంశెట్టి రమేష్, పసుపులేటి సుజాత, మాళోత్ వెంకటలాల్, ధనియాకుల రాజకుమారి, మన్నేపల్లి సుగుణాదేవి, ఆలోత్‌పరేంగన్, బాణోత్ మంజుల, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్‌బాబా హాజరుకాగా ఈసందర్భంగా ఎంపిటిసి, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ఎంపిపిగా బట్టు నాగరాజును ప్రతిపాదించగా, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకటలాల్ బలపరచడం జరిగింది. అందుకు 8మంది ఎంపిటిసీలు చేతులు ఎత్తి ఎంపిపిగా నాగరాజుకు మద్దతు తెలిపగా, మెజారిటి సభ్యుల ఆమోదం మేరకు ఆర్డిఓ అలివేలు బట్టు నాగరాజును మండల పరిషత్ అధ్యక్షులుగా ప్రకటించి ధృవీకరణ పత్రాన్ని అందించారు. గతనెల 21న ఎంపిపి పదవీకి 8మంది ఎంపిటిసిలు అవిశ్వాసం ప్రకటించి ఆర్డిఓకు అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని అందించారు. కొన్ని రోజుల తదుపరి ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్ ఎంపిపి పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైన సంగతి విదితమే. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు, ఎంపిడిఓ రవీందర్, డిప్యూటి తహశీల్దార్ సుధాకర్ పాల్గొనగా డోర్నకల్ సిఐ ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో గార్ల బయ్యారం ఎస్సైలు ఎస్ జీనత్‌కుమార్, ఉపేందర్,లు గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

## మండల నూతన తహశీల్దార్‌గా రవీందర్

గార్ల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త:



గార్లమండల నూతన తహశీల్దార్‌గా కె. రవీందర్ సోమవారం పదవీబాధ్యతలు చేపట్టారు. నూతన తహశీల్దార్ రవీందర్ ములుగుజిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తు ఎన్నికల బదిలీలో భాగంగా గార్ల మండల తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీరించారు. తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన స్వాతిబిందు బదిలీపై వెళ్ళారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రెవిన్యూ సమస్యలు, సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు ధరఖాస్తులు చేసుకొని కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ప్రజాసమస్యల విషయంలో నిజాయితీగా వ్యవహరించి సహకరించాలని సిబ్బందికి సూచించారు.

## పట్టణ ఉపాధిహామీ చట్టం చేసి అమలు చేయాలి

### -సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

గార్ల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త:



జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేసి తక్షణమే అమలు చేయాలని సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మె విజయవంతాన్ని కోరుతు సోమవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాధి హామీ పథకంలో కొలతలు లేకుండా కేరళరాష్ట్రంలో అమలు తరహాలో కూలీలకు కనీస కూలీ600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పనివిధానాన్ని అమలు చేసి కార్మికులకు కనీస వేతనం చెల్లించాలన్నారు. వ్యవసాయ రంగంలో నూతన విప్లవాన్ని తీసుకవచ్చేందుకు కేంద్రప్రభుత్వం డాక్టర్ స్వామినాథన్ కమిటి సిఫారస్‌లను అమలు చేస్తామని చెప్పి ఆహార దాన్యాల పంటలతో పాటు వ్యాపార పంటలను ప్రోత్స హించాలన్నారు. కార్మికుల హక్కుల, సమస్యల పరిష్కారం కోసం సంఘాలు పెట్టే విధానాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేయడం ధారుణమని మండిపడ్డారు. పదేండ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలి పెరిగిపోయాయని, పెట్టుబడి దారుల సంపద పెరిగిందని, కార్మికుల సంపద తగ్గినదన్నారు. నిత్యావసర సరుకుల పెరుగుదల నియంత్రణ చట్టం ఉండగా కేంద్రప్రభుత్వం రద్దుచేసిందని విమర్శించారు. ఈనెల16న దేశవ్యాప్తంగా కార్మిక, కర్షకుల సార్వత్రిక సమ్మెలో అఖిల భారత రైతుసంఘాలు, కార్మిక సంఘాలు, కార్మిక, కర్షక సాధారణ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు బండ్ల అప్పిరెడ్డి, కందునూరి శ్రీనివాస్, భూక్యహరినాయక్, మౌలానా, జడశ్రీను, లల్లూ, నాగరాజు, మల్లయ్య, ప్రవీణ్, సర్వర్, వీరస్వామి, ఇస్తారి, భిక్షం, కార్మికులు, తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో ఆశావర్కర్లందరు పాల్గొనాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్తసమ్మెలో జిల్లాలోని ఆశావర్కర్లు అందరు పాల్గొనాలని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ ఉపేంద్ర కోరారు. సోమవారం జిల్లా వైద్యాధికారి అంబరీషకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం స్కీం వర్కర్లను గుర్తించకుండా, కనీస వేతనాలు నిర్ణయించకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్నారని విమర్శించారు. జిల్లాలోని ఆశావర్కర్లందరు దేశవ్యాప్త సమ్మె, గ్రామీణభారతబంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, కాలేశ్వరి, సుజాత, నిర్మల, జ్యోతి, హేమలత, రసూల్‌బి, సరస్వతి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు దైవభక్తిని కలిగి ఉండాలి

మరిపెడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నీలికుర్తి శివారు మాన్యతండాలో బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ దైవచింతనతోనే ప్రశాంతమైన జీవితాన్ని గడుపవచ్చన్నారు. బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో గిరిజన ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో తులతుగాలని ప్రార్థించారు. దాతల, గిరిజనుల ఆర్థిక సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు గ్రామపెద్దలు హర్యానాయక్, జీన్యానాయక్, వెంకన్ననాయక్, సూరానాయక్, బిచ్చనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# లోను ఇస్తామని రూ.4,20వేలు కాజేశారని ఫిర్యాదు : ఎస్సై క్రాంతి కిరణ్



నెల్లికుదురు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని నైనాల గ్రామ వాస్తవ్యుడు పులి శోభన్‌బాబుకు గుర్తు తెలియని వ్యక్తి పోన్‌చేసి మీకు ప్రధాన మంత్రి సమృద్ధి కేంద్రం ద్వార రూ.5లక్షలు మంజూరైందని వివిద రిజిస్టేషన్ల పేర్లతో తమవద్ద నుండి రూ.4,20వేలు కాజేశారని ఫిర్యాదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...సదరు గుర్తు తెలియని వ్యక్తి మీకు ఇప్కో కంపెనీ నుండి ఫర్టీలైజర్‌షాపు పెట్టుకోవడానికి ప్రధాన మంత్రి సమృద్ధి కేంద్రం ద్వార రూ.5లక్షలు మంజూరైందని ఈ నెల 21న 8336869931 పోన్ నెంబర్‌తో బాదితునికి పోన్ చేయగా,బాదితుడు పులి శోభన్‌బాబు గుర్తు తెలియని వ్యక్తిని నమ్మి,లోన్ రావడానికి ప్రాసెస్ ఫీ,ఫర్టీలైజర్ రిజిస్టేషన్ ఫీ,కెమికల్ లైసెన్సు ఇలా పలు విధాలైన ఫీజుల పేర్లతో గుర్తు తెలియని వ్యకి చేసిన పోన్‌నెంబర్,అకౌంట్ నెంబర్లకు రూ.4,20వేలు చెల్లించాడు.అనంతరం లోన్ విషయాలను తెల్సుకోవడానికి శోభన్‌బాబు ప్రయత్నించగా సెల్ పనిచేయకపోవడంతో అనుమానంతో సంబందిత సెల్ వివరాలు తెలుసుకోగా సదరు వ్యక్తి మాల దివాకర్ తండ్రి తిమ్మరాజులు గ్రామం మస్తానయ్య వీధి,పాత గుంతకల్,అనంతరపుర్ అని ఉందని తెల్సుకోవడంతో తనను మోసం చేసిన వ్యక్తిని పట్టుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజలు గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దని,నమ్మి ఈలాంటి మోసాలను తెచ్చుకొవద్దని మండల ప్రజలకు సలహా అందచేశారు.

# రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల కేంద్రానికి చెందిన వరిపెల్లి పూర్ణచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రజకసంఘం సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.....ప్రభుత్వం బిసిలకు అందించే ప్రభుత్వ రుణాల్లో రజకులకు ప్రాధాన్యత ఇవ్వాలని,లాండ్రి వర్కర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని,ఇనాం అసైన్‌మెంట్ భూములకు రక్షణ ఏర్పాటు చేయాలని,రజకుల లాండ్రిషాపులకు 2వందల విద్యుత్ యూనిట్లనుండి 4వందల విద్యుత్ యూనిట్లకు మార్చాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.




## భక్త మార్కండేయుని జయంతి

నెల్లికుదురు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

భక్తితో మృత్యువునే జయించిన మహా భక్తుడు భక్త మార్కండేయుని పద్మశాల సంఘం జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని మదనతుర్తి గ్రామంలో భక్త మార్కండేయ జయంతిని పురష్కరించుకుని మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి,టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకుని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మదనతుర్తి గ్రామశాఖ అధ్యక్షులు అనబత్తుల వెంకటేశ్వర్లు,కొప్పు జనార్దన్,శ్రీను,లక్ష్మన్,వెంకన్న,రాజు,బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భక్తమార్కండేయ జయంతి వేడుకలు

చిన్నగూడూరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆలయ ప్రాంగాణంలో భక్తమార్కండేయ మహార్షి జయంతి ఉత్సవాలను సోమవారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తమార్కండేయ పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు దాసరి నరేందర్, ప్రధాన కార్యదర్శి ఆడేపు వెంకన్న, కోశాధికారి పులిపాటి నాగన్న, మండల కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, చిట్యాల వెంకన్న, వెంగలి వెంకన్న, నారాయణ, వీరస్వామి, వెంకన్న, సాయిగణేష్, కోట వెంకన్న, బుచ్చిరాములు, కరుణాకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

హసన్‌పర్తి ప్రభాతవార్త:

హసన్ పర్తి పోలీస్ స్టేషన్‌కు సీఐగా వచ్చిన సురేష్‌ను హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తేలు మాచర్ల మహేందర్, రాజు, అశోక్, కిరణ్ చందు, రజనీకాంత్, శ్రీధర్, శ్రీరాములు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కేను ఇచ్చి స్వాగతం పలికారు.




## -రెడ్డి సంఘం నాయకులు

హసన్ పర్తి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన సీఐ సురేష్‌ను హసన్ పర్తి మండలానికి చెందిన రెడ్డి సంఘం నాయకులు వీసం సురేందర్ రెడ్డి సోమవారం కలిసి సత్కరించి స్వాతం పలికారు. ఆయనతోపాటు మరికొంతమంది రెడ్డి సంఘం నాయకులు ఉన్నారు.




## వృద్ధులు,అనాథలకు దుస్తుల పంపిణీ

ఇనుగుర్తి,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ఎం హుస్సెన్ పుట్టినరోజు వేడుకను పురష్కరించుకుని తన మిత్రులు సోమవారం వృద్దులు,అనాధలకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు పెద్ద వెంకన్న,పరుపాటి రాజేందర్,గడ్డం శ్రీకాంత్,పాష, కుంచాల నవీన్,చిన్నాల కట్టయ్య,గంజి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నిక

పెద్దవంగర,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలో గౌరవ అధ్యక్షునిగా బోగోజు భద్రయ్యచారి, అధ్యక్షునిగా కందుల శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి నవీన్, రాయారపు రాజు, ప్రధాన కార్యదర్శిగా పల్లపు శ్రీనివాస్, కోశాధికారిగా సుధగాని యాకయ్య, ప్రచార కార్యదర్శిగా చింతల ఐలయ్య, తులసి వేణు, ముఖ్య సలహాదారులుగా గుళ్లపల్లి సదానందం, పానుగోతు బాలాజీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మడల ప్రెస్‌క్లబ్ కమిటీని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. సంయుక్తంగానే అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరు చేయుతనందించాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన జర్నలిస్టులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోతు సుధాకర్, రామ్మూర్తి, భాస్కర్, శ్రీనివాస్, మధు, మల్లేష్, రాజశేఖర్, రత్నాకర్‌రెడ్డి, సత్యం, సతీష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులకే ఇండ్ల మంజూరు

చిన్నగూడూరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరు అయ్యేలా కృషిచేస్తానని మాజీ పిఎసిఎస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రావుల రాంరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంలో కొందరు వ్యక్తులు నాపై దష్ప్రచారం చేశారని ఇది సరైన పద్దతి కాదన్నారు. గత ప్రభుత్వ బిఆర్ఎస్ నాయకులు లబ్దిదారుల నుండి డబ్బులు వసూలు చేశారని ఇంతవరకు ఇండ్లు మంజూరు చేయలేదని అనేక మంది నావద్దకు వచ్చి చెప్పారన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకే నిజమైన నిరుపేదలకు ఉచితంగానే ఇండ్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, నాయకులు శ్రీను, జీవన్, శ్రీను, ఆదాం, జహంగీర్, వెంకన్న, శేఖర్, రవి, రామన్న, వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

ఈనెల 16న దేశవ్యాప్తంగా చేపడుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులందరు సమిష్టిగా పాల్గొని వియవంతం చేయాలని ఏఐసిటియు జిల్లా జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న కోరారు. కేసముద్రం మార్కెట్ యార్డులో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి దారులకు, యాజమాన్యాలకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి,




కిషన్, చిన్న వెంకన్న, లచ్చు, శ్రీను, యాకయ్య, భధ్రు, ఉప్పలయ్య, బిచ్చానాయక్ పాల్గొన్నారు.

## కేసముద్రంలో మార్కండేయ జయంతి

*కేసముద్రం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

పద్మశాలి సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రంలో మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈమేరకు స్థానిక పద్మశాలి భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సామల నర్సయ్య పతకావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఓ రవీందర్ పాల్గొని మాట్లాడుతూ మహాభక్తుడైన మార్కండేయుడు పద్మశాలీలందరికి ఆరాధ్యదైవంగా కీర్తించబడు తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీను తో పాటు ఆ సంఘ నాయకులు మామిడాల శ్రీనివాస్, సామల రమేష్, మిడతపల్లి ప్రకాష్, చలమల్ల



కిరణ్, బొద్దుల సతీష్, రంజిత్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, సూరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు తహసిల్దార్‌గా స్వేత

*గూడూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



గూడూరు తహసిల్దార్‌గా ఎం శ్వేత సోమవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహసిల్దార్‌గా పని చేసిన మామిడి అశోక్‌కుమార్ ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మూకుమ్మడి బదిలీల్లో భద్రాచలం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో డిఎఓగా విధులు నిర్వహిస్తున్న ఎం శ్వేతను కేటాయి ంచారు. ఈమేరకు స్వేత సోమ వారం తహసిల్ కార్యాలయానికి చేరుకొని విధుల్లో చేరారు. కాగా నూతన తహసిల్దార్ శ్వేతకు డిటి కోమల ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐలు మల్లయ్య, షబానా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

*కేసుముద్రం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



మూడు విప్లవ సంస్థల ఆధ్వర్యంలో మార్చి 3న జరిగే ఐక్యత జాతీయ మహాసభల వాల్‌పోస్టర్లను సోమవారం కేసముద్రం మండలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి మలుకూరి జగ్గన్న మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కలిగించే కార్యక్రమమే లక్ష్యంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా, సిపిఐఎంఎల్ పిసిసి, సిపిఐఎంఎల్ రెవల్యూషనరీ ఇన్సెటివ్ పార్టీలు ఐక్యత మహాసభలు నిర్వహిస్తు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు కె భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, ఆవుల కట్టయ్య, ఉమ్మగాని సత్యం, ఈరెల్లి మల్లేష్, రాపాక శంకరయ్య పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త భారత్ బంద్‌లో యావత్ కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేఆయలని ఏఐసీటియు హనుమకొండ జిల్లా కన్వీనర్ ఎమ్మెస్ రావు పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య పోరాట కాలంలోనే సాధించుకున్న కార్మిక చట్టాలకు బిజెపి ప్రభుత్వం పాతరేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారని,ఈ లేబర్ కోడ్‌ల ద్వారా పనిగంటలు పెంచడం,సమ్మె చేసే హక్కు తొలగించడం,ఒకరోజు సమ్మె చేస్తే ఎనిమిది రోజుల వేతనం కట్ చేయడం,ఇష్టారాజ్యాంగ కార్మికులను తొలగించడం వంటి నిర్ణయాలను లేబర్ కోడ్ దావ్నఅ మోడీ ప్రభుత్వం కార్మికులను బానిసత్వంలోకి నుడుతున్నారని,దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం అత్యంత వేగంగా మోడీ ప్రభుత్వం చేస్తున్నదని,రైతాంగ ఉనికికే నష్టం చేసు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను సుదీర్ఘ పోరాట వల్ల రద్దయినా దొడ్డిదోవన అమలు చేస్తున్నారని అన్నారు.ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మె అఖిలపక్ష కార్మిక,రైతాంగ సంఘాల నాయకత్వంలో జరుగుతున్నదని ఈ సమ్మెతో దేశాన్ని రక్షించుకుందాం అంటూ మోడీని గద్ద దింపుదామంటూ ప్రతిన బూనాలని ఎమ్మెస్ రావు పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 14వ తేదీన దేయి స్థంభాల గుడి నుండి కలెక్టరేట్ వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ, ఫిబ్రవరి 16వ తేదీన హనుమకొండలోని ఏకశిలా పార్క్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన కలెక్టరేట్ ఎదుట ధర్నా మరియు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించాలని కార్మిక కర్షక రైతాంగాన్ని ఎమ్మెస్ రావు కోరారు.

## బిఆర్ఎస్ బహిరంగసభను విజయవంతం చేయాలి

*పెద్దవంగర,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*

నల్గొండలో జరిగే బిఆర్ఎస్ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్‌మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పిలుపునిచ్చారు. ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వానికిఅప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుండితెలంగాణ సాగునీటి జలాల హక్కులను కాపాడుకునేందుకు నిర్వహించే భారీ బహిరంగ సభకుమండలం నుండి నాయకులు, పార్టీ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ఇంచార్జ్ బియ్యాల సోమేశ్వర్‌రావు, మండలప్రధాన కార్యదర్శి శ్రీరాంసంజయ్, బిక్షపతి, మల్లిఖార్జునచారి, ముజీబ్, సోమన్న,కుమారస్వామి శ్రీరాం రాము, బాలు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు..

*కాటారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

దేశ వ్యాప్తంగా ఉన్న నేతగాని కుల చరిత్రలో మొట్టమొదటి సారి వారి మూల పురుషుడైన మార్కండేయ మహర్షి జయంతిని నేతగాని(దేవాంగ) కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా 20పేజీలు గల నేతగాని కుల చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా నేతగాని(దేవాంగ) కులం వారు మాట్లాడుతూ..పరమేశ్వరుని నేత్రం నుండి దేవతలకు బట్టలు నేయడానికి పుట్టిన దేవల మహర్షి వారసులం మేము అన్నారని అన్నారు. సా.శ. 1509-1529చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల కాలంలో దేవాంగ కులం నుండి విడిపోయి 'నేతగాని'గా అంతరించి, ప్రస్తుతం వ్యవహారిక భాషలో నేతకానిగా పిలువబడుతున్నారని అన్నారు. ఆకాలంలో మేము బట్టలు వేస్తే శాలి వారు అమ్ముకొని వచ్చేవారని, మేడారం రాజ్యంలో సమ్మక్క-సారాలమ్మ దేవేతలకు బట్టలు అందించినది నేతగాని వారిమేనని తెలిపారు. మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా నేతగాని(దేవాంగ) కుల చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు.




## ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి

*నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి అని రైతు,కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం నర్సంపేటలోని ఎంసిపిఐ(యు) కార్యాలయంలో రైతు సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రైతు,కార్మిక సంఘాల నాయకులు పంజాల రమేష్, భూక్య సమ్మయ్య, గోనె యువరాజ్, ఎలకంటి రాజేందర్, నగెల్లి కొమురయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్ మిత్రులైన ఆధాని, అంబానీలకు అప్పచెప్పాడని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ అమ్మకానికి పెట్టి చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించకుండా దేశంలో నిరుద్యోగాన్ని పెంచాడని,దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి,నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బ తీశాడని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కె.రవి, అనంతగిరి రవి, ఎండీ మసుక్, ఎం,గోవర్ధన చారి, సదానందం, భీమాగాని మల్లయ్య,సాంబయ్య, రాజు, బి.కుమారస్వామి,నరసంహా రాములు, గణేష్, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ వేడుకల్లో ఉప్పరపల్లి పాఠశాలకు ప్రధమ స్థానం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

సైన్స్ దినోత్సవ వేడుకల్లో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్ఎం పి.జయ తెలిపారు. సైన్స్ దినోత్సవ పోటీల కవితల విభాగంలో పాఠశాలకు చెందిన కళ్లెపు శ్రీజ అత్యుత్తమ ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలువడమే కాక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతలతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగిందన్నారు. ఇందుకు గైడ్‌టీచర్లుగా సుందర్ వ్యవహరించగా మాధవి, పిన్నింటి బాలాజీరావులు తమవంతు సహకారం, ప్రోత్సాహం అందించారు. ఇటీవల కాలంలో ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం పట్ల హెచ్ఎం సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధిస్తారని తాము ఆశిస్తున్నామన్నారు.

## రాష్ట్ర స్థాయి అవార్డుకు కాకతీయ విద్యార్థి

*నల్లబెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

రాష్ట్రస్థాయి సైన్స్ ఇన్స్పైర్ మానక్ అవార్డును నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన కాకతీయ బ్రిలియంట్ స్టార్ హైస్కూల్ విద్యార్థి ఎంపికయ్యారు.కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ హై స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న ఎల్ అవంతిక రెడ్డి గత నెల చివరి వారంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో బైక్ విత్ సూపర్ ప్రొడక్షన్ అనే ప్రోడక్ట్‌ను రూపొందించి ఆ పోటీలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడంతో నిర్వాహకులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.ఈ ప్రాజెక్టుకు ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయుడు జె.శివ గైడ్ టీచర్‌గా ఉన్నారు.సోమవారం రీజనల్ సైన్స్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వాసంతి చేతుల మీదుగా అవంతిక రెడ్డి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన అవంతిక రెడ్డిని పాఠశాల డైరెక్టర్లు కమలాకర్ రావు, రాజిరెడ్డి ప్రధానోపాధ్యాయుడు రణధీర్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# మేడారంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

**ఏటూరునాగారం ఐటిడిఏ పీఓ అంకిత్**

**ములుగు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ**

*ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :*

మేడారం జాతరలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఐటిడిఏ పీఓ అంకిత్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో జాతర విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందితో మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతరను అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరించి మహా జాతరను విజయవంతం చేయాలన్నారు. జంపన్న వాగు వద్ద విధులు నిర్వర్తించే అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జాతర పరిస రాల్లో భక్తులకు అర్థమ య్యేలా ఆర్ అండ్ బి శాఖ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జన సమూ హంలో పారిశుద్ధ్య నిర్వహణ 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటి కప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది యూని ఫాం, గ్లౌజ్‌లు, మాస్కులు ధరించేలా అధికా రులు చూడా లని పేర్కొన్నారు. ఆరోగ్య పరంగా అన్ని రకాల మందు లను అందు బాటులో ఉంచుకొని వైద్య సిబ్బంది సేవలం దించాలని సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిస రాలు, గిరిజన సంస్కృతి, సాంప్ర దాయాల ప్రకారం జాతర నిర్వ హించాలని తెలిపారు. శాఖల వారు సెక్టార్లను అంతర్గ తంగా విభజించి, సిబ్బందికి



షిప్పుటవారీగా విధులు అప్పజెప్పా లన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, జాతరలో ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా జరుపుకోవాలని తెలిపారు. గద్దెల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది సహనం కోల్పోకుండా భక్తులకు సేవలందించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జాతర నిర్వహణ ప్రతిసారి ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలని తెలిపారు. ప్రతి సెక్టార్‌లో త్రాగునీరు. టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు గోపాల్, సెక్టోరల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం ఫస్ట్‌లెవల్ చెకింగ్ ప్రక్రియ తనిఖీ

**మొదటి పేజి తరువాయి**

కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, సుమారు 3785, ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్ 1366, కంట్రోల్‌యూనిట్స్ 1122, వివిప్యాట్స్ 1297 ఇప్పటివరకు 3127ఎఫ్ఎల్‌సీ పూర్తిచేయడం జరిగిందని, 14వ తేదీలోగా మిగిలిన ఈవీఎంల తనిఖీ పూర్తిచేయడం జరుగుతుందన్నారు. పదిమంది ఇంజనీర్లు, సుమారు 150మంది సిబ్బందితో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ఫస్ట్‌లెవల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. సీఈవో ఈవీఎం కన్సల్టెంట్ అధికారి ఎ.ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనల మేరకు జరుగుతున్న ఎఫ్ఎల్‌సీ



ప్రక్రియలు పరిశీలించడం జరిగిందని, అన్ని నిబంధనల ప్రకారం ఎఫ్ఎల్‌సీ జరుగుతుందని, గడువులోగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ తనిఖీ పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక కలెక్టర్ సుహాసిని, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నత్తనడన సాగుతున్న ఎండోమెంట్ భవనాలు

**-మీడియా పాయింట్ డైనింగ్ హాల్ పనులకు క్యూరింగ్ లేదు**

**-పూజారుల పూజా మందిరాన్ని గాలికి వదిలేసిన కాంట్రాక్టర్**

**-పనుల్లో నాణ్యతను క్యూరింగ్‌ను పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు**

**-లక్షల నిధులతో చేపట్టిన పనులు, ఇష్టారాజ్యంగా చేస్తున్న వైనం**

**-పనులు బాగా లేకుంటే బిల్లులు ఆపుతామని మంత్రి హెచ్చరికలు గాలికేనా ?**

*మేడారం, ప్రభాతవార్త :*

భక్తుల సౌకర్యం కోసం ఎండోమెంట్ ద్వారా చేస్తున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. గద్దెల వెనుక వైపున నాలుగు విధాలుగా పనులు చేస్తున్నారు. గద్దెలకు వెనుక భాగాన మంకె పక్కన్నే మీడియా పాయింట్ భవనాన్ని నిర్మిస్తున్నారు. కానీ భవనానికి రెండు రోజుల క్రితమే స్లాబ్ వేశారు. క్యూరింగ్ చేయడం లేదు. దీంతో గోడలకు తడి లేకపోవడంతో పగుళ్ళు తేలుతున్నాయి. ఈ విషయం గద్దెల వద్దకు దర్శనానికి వచ్చిన ప్రతి భక్తులు చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అదేవిధంగా దీనికి ఎదురుగా ఉన్నటువంటి వీఐపీ అధికారులు పూజల కోసం వెళ్ళే పూజామందిరం పనులు కూడా గాలికి వదిలేశారనే ఆరో పణలు ఉన్నాయి. కాంట్రాక్టర్ మాత్రం కనీసం పనుల వైపు కూడా చూడకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. ఎప్పుడో ఒకసారి చూసి



వెళ్తున్నారు. ఇదేమి విచిత్రమో కానీ నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని అంటున్నారు. గద్దెల చుట్టూ చేపట్టిన పలు రకాల పనుల్లో పూజా మందిరం, ఎదుర్కొళ్ళ గడి పనులు పూర్తయ్యాయి. భోజన శాల నూతనంగా నిర్మించే భవనం నాణ్యత లేకుండా ఉంది. ఈ ఐదు రకాల పనులు ఆలస్యంగా ప్రారంభించి హడావుడిగా చేసి ముగించారు. మంకె పక్కన గల మీడియా పాయింట్ నిర్మాణ పనులు అరకొరగా చేసి వదిలేశారని అంటున్నారు. జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా సీతక్క సైతం పరిశీలించారు. ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతర ఇంకా 10 రోజులే ఉందని, దేవాదాయ శాఖ ద్వారా చేపట్టిన పనులు ఇలా చేయడం ఏంటని ప్రశ్నించారు.

## పట్టు పరిశ్రమ రంగంలో రైతులు గణనీయమైన ప్రగతిని సాధించాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

పట్టు పరిశ్రమ రంగంలో రైతులు గణనీయమైన ప్రగతిని సాధించాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం,కేంద్రీయ పట్టు మండల,ములుగు, సిద్దిపేట జిల్లాలు,తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పట్టు రైతులు, రీలర్లు, వీవర్ల సమ్మేళనం పట్టు కృషి మేళాను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ స్టాళ్లను కలెక్టర్ సందర్శించగా వాటిని గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టు పరిశ్రమలో గణీనయమైన ప్రగతిని సాధించి ఆదర్శంగా నిలవాలన్నారు. పట్టు పరిశ్రమ రంగానికి సహకారం అందిస్తామన్నారు. సమావేశానికి రావడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ శాఖ జెడి లత మాట్లాడుతూ పట్టు పరిశ్రమల రంగంలో రైతులు లాభాలను గడిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మైసూర్‌లోని సిఎస్ ఆర్టిఐ డైరెక్టర్ గాంధీ దాస్, వరంగల్ జెడిఎస్ అన సూయ, డాక్టర్ వినోద కుమా ర్ యాదవ్, అధికా రులు, పట్టు రైతులు, రీలర్లు, వీవర్లు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*



వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీక రించారు. ఈసందర్భంగా జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన కె.మోహన్‌రెడ్డి తమ పక్కభూమిలో నిబంధనలకు విరుద్ధంగా సెల్‌టవర్ నిర్మిస్తున్నారని అట్టి సెల్‌టవర్‌ను తీసివేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా వివిధ సమస్యలపై స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం, ఉప్పుగల్, లింగాలఘణపురం మండలం వడిచర్ల, జనగామ మండలంతోపాటు ఇతర గ్రామాల నుంచి ప్రజలు ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తులు అందచేశారు. సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 19డిపార్ట్‌మెంట్‌లకు గాను మొత్తం 60దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్ర మంలో స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోరామ్మూర్తి, డీఆర్‌డీవో మొగులప్ప, జడ్పీసీఈవో అనిల్ కుమార్, డీఈవో వినోద్‌కుమార్, డీఈవో రాము పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*

జిల్లాలో ధరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని టిడబ్ల్యూజిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు మట్టూరి నాగేశ్వర్‌రావు కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ లేఖనెంబర్ 17/ఎ1/2022-24 డిపిఆర్‌వో శ్రీనివాసరావుకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మూడవ విడత ధరఖాస్తుల పరిశీలన ఈ నెల 5న ఉంటుందని సర్క్యూలర్ విడుదల చేసి తన ఇష్టారీతిన వ్యవహరిస్తూ జర్నలిస్టులతో తగాదాలకు పాల్పడుతున్నాడన్నారు. గతంలో జనగామలో డిపిఆర్‌వోగా పనిచేసి అక్కడి జర్నలిస్టులు ఇతనిపై చేసిన ఆరోపణలు అనేకం ఉన్నా యన్నారు. ఇప్పటికి కూడా శ్రీనివాసరావు అనేక కోర్టు కేసులు ఎదుర్కొంటు న్నాడన్నారు. డిపిఆర్‌వో ప్రవర్తనతో అనేకమంది జర్నలిస్టులు మానసిక వేధనకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో కూడా అవినీతికి పాల్పడ్డాడన్నారు. కలెక్టర్ గారె చైర్మన్‌గా అతనిపై చర్యలు తీసుకొని మూడవ విడత అక్రిడిటేషన్ కమిటీ ద్వారా ధరఖాస్తుల పరిశీలన చేసి అర్హులైన వారందరికి అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్క రించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి కలెక్టర్ సిక్తాపట్నాయక్ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఫిర్యాదులను స్వీక రించారు. ప్రజల నుంచి ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు పరిష్క రించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ సమస్య లపై ప్రజల నుండి 89 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో వై.వి.గణేష, డిఆర్వో శ్రీనివాస్‌కుమార్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

